www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
15.06.2024
సంపుటి:2 సంచిక:241

విశాల భారతి
తెలుగు దిన పత్రిక




# ముందుమాట ఎఫెక్ట్
## ఇద్దరు అధికారులపై చర్యలు

- ప్రభుత్వ పాఠ్యపుస్తకాల విభాగం డైరెక్టర్ శ్రీనివాసచారి,
- ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ రాధారెడ్డిపై బదిలీ వేటు
- తెలుగు పాఠ్యపుస్తకం ముందుమాటలో కేసీఆర్ పేరు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
తెలుగు పాఠ్యపుస్తకం ముందు మాటలో తప్పులపై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాఠ్యపుస్తకాల విభాగం డైరెక్టర్ శ్రీనివాసచారి, ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ రాధారెడ్డిపై చర్యలకు ఆదేశించింది. పాఠ్యపుస్తకాల బాధ్యతల నుంచి శ్రీనివాసచారి, రాధారెడ్డిని తొలగిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్‌గా పాఠశాల విద్య అదనపు డైరెక్టర్ రమేశ్‌కు బాధ్యతలు అప్పగించారు. టీఆర్ఈఐఎస్ కార్యదర్శి రమణ కుమార్‌కి ముద్రణ సేవల విభాగం డైరెక్టర్‌గా బాధ్యతలు కేటాయించారు, తెలంగాణలో ఒకటి నుంచి పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందజేసిన తెలుగు వాచకం పాఠ్య పుస్తకాలను వెనక్కి తీసుకోనున్నారు. పంపిణీ చేయని వాటిని పిల్లలకు ఇవ్వకుండా నిలిపివేశారు. 24 లక్షల పుస్తకాల్లోని ముందుమాటలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు, అధికారుల పేర్లను ముద్రించారు. ఏళ్ల క్రితం నాటి ముందుమాటలో మార్పులు చేయకుండా రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్‌టీ) అధికారులు

..మిగతా 2 లో

# మళ్లీ చిక్కుల్లో మామా అల్లుళ్లు



- మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డిపై కేసు
- 32 గుంటల భూమి కబ్జా చేశారంటూ
- సాఫ్ట్ వేర్ ఇంజినీర్ ఫిర్యాదు
- సర్వే నిర్వహించిన అధికారులు
- మల్లారెడ్డి కబ్జా చేసినట్టు నిర్ధారణ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డికి పరిస్థితులు అనుకూలంగా లేవు. ఆయనపై వారానికో కబ్జా కేసు నమోదు అవుతోంది. తాజాగా పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఆయనపై మరో కేసు నమోదయింది. తమకు ఉన్న 32గుంటల భూమి కబ్జా చేసి, అందులో తమ కట్టడాలను కూల్చివేశారని ఓ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన పోలీసులు మల్లారెడ్డితో పాటు ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డిపైనా ఏడు సెక్షన్ల కింద కేసులు పెట్టారు. శేరి శ్రీనివాస్ రెడ్డి అనే సాఫ్ట్ వేర్ ఇంజినీర్‌కు మేడ్చల్ జిల్లా సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82లో భూమి ఉంది. ఆ భూమి తమదేనంటూ మల్లారెడ్డి కబ్జా చేశారు. ఈ భూ వివాదం కోర్టుకు వెళ్లింది. కోర్టు కేసులు, ఆదేశాలు ఉన్నప్పటికీ.. 32 గుంటలకుపైగా ఆక్రమించుకున్నారు. ఈ భూమి విషయంలో ఇటీవల మల్లారెడ్డి, ఆయన అల్లుడు..ఇతరులు వేసుకున్న ఫెన్సింగ్ తీసేసి హంగామా చేశారు. వివాదంపై అధికారులు సర్వే చేశారు. డాక్యుమెంట్ల ప్రకారం మల్లారెడ్డికి 29 గుంటల భూమి మాత్రమే ఉందని తేల్చారు. అధికారులు జూన్ 13న హైకోర్టుకు నివేదిక అందించారు. సర్వే రిపోర్ట్‌ను కోర్టు ద్వారా సైబరాబాద్ పోలీసులకు అందజేశారు. దీంతో మల్లారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేశారు పోలీసులు. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82లో ఉన్న రెండున్నరెకరాల భూమి తమదేనని మల్లారెడ్డి అంటున్నారు. అయితే అందులో 1.11 ఎకరాలు తమదేనని, తలా 400 గజాలు కొన్నామని, కోర్టు తీర్పు తమకే అనుకూలంగా వచ్చిందని పదిహేను మంది వ్యక్తులు ఫెన్సింగ్ వేసుకున్నారు. ఈ ఫెన్సింగ్‌ను మల్లారెడ్డి తన అల్లుడు మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డితో వచ్చి మే 19వ తేదీన తొలగించారు. ఈ సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ భూ వివాదంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అద్దూరి లక్ష్మణ్ కూడా ఉన్నారు. భూమి తమదే అంటున్న పదిహేను మందిలో ఆయన కూడా ఒకరు. గతంలోనే సర్వే కోసం ఎన్నిసార్లు రమ్మని చెప్పినా మల్లారెడ్డి రాలేదని.. తనకు సర్వే అవసరంలేదని చెప్పారని ఆయన ఆరోపించారు. 82/e సర్వే నెంబర్‌లో ల్యాండ్‌పై ఇంజెక్షన్ అర్డర్ వేసినా దానికి కౌంటర్ వేయలేదు. అధికారంలో ఉన్న సమయంలో అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ కూడా ల్యాండ్ వివాదం సెటిల్ చేసుకోమని చెప్పినా . కేటీఆర్ మాటలను కూడా మల్లారెడ్డి పెడచెవిన పెట్టారని ఆరోపించారు. తమ వద్ద భూమికి సంబంధించిన అన్ని పత్రాలు ఉన్నాయని మల్లారెడ్డి అన్నారు . ఈ వివాదం తర్వాత ప్రభుత్వం ఆ స్థలంలో సర్వే చేయించింది. మల్లారెడ్డి, ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డిల సమక్షంలోనే సర్వే చేశారు.



## సాంకేతిక రంగంలో ఏకఛత్రాధిపత్యానికి
# అంతం పలకాలి

- జీ7 సమ్మిట్‌లో దేశాధినేతలతో మోదీ చర్చలు
- రష్యా-ఉక్రెయిన్ వివాద అంశాలు మోదీకి తెలిపిన జెలెన్‌స్కీ
- శాంతియుత పరిష్కారానికి భారత్ మద్దతిస్తోంది
- విషయాన్ని తెలిపిన విదేశాంగ మంత్రిత్వ శాఖ

**విశాలభారతి,వెబ్ డెస్క్:**
ఇటలీలో జరుగుతున్న జీ7 శిఖరాగ్ర సదస్సు నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ పలు దేశాధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. తొలుత ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో సమావేశమైన మోదీ, ఇరు దేశాల మధ్య రక్షణ, అణు, అంతరిక్ష రంగాలతో సహా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై చర్చించారు. వీటితో పాటు పలు ప్రపంచ, ప్రాంతీయ సమస్యలపై అభిప్రాయాలను పంచుకున్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడితో ప్రధాని మోదీ చర్చలు జరిపిన విషయాన్ని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.
అనంతరం జీ7 ఔట్‌రీచ్ కార్యక్రమంలోనూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారు. సాంకేతిక రంగంలో ఏకఛత్రాధిపత్యానికి అంతం పలకాలని మోదీ పిలుపునిచ్చారు. గతేడాది జరిగిన జీ20 సమావేశంలోనూ ఏఐ ఆవశ్యకతను చెప్పినట్లు గుర్తు చేశారు. ఇదే అంశాన్ని దృష్టిలో పెట్టుకుని ఏఐ ఫర్ ఆల్ అనే విధానాన్ని అవలంభిస్తున్నట్లు వివరించారు.
ఆ తర్వాత బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌తోనూ ప్రధాని మోదీ ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొన్నారు. ద్వైపాక్షిక బంధం, ఉమ్మడి ప్రయోజనాలపై సునాక్‌తో మోదీ చర్చించారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతోనూ మోదీ చర్చలు జరిపారు. రష్యాఉక్రెయిన్ వివాదానికి సంబంధించిన పలు అంశాలను ప్రధాని

..మిగతా 2 లో



## మీ అహంకారం వల్లే
# 241 సీట్లు

- **మీ పొగరు దించేందుకు రాముడు ఇలా చేశాడు**
- **బీజేపీకి తక్కువ సీట్లు రావడంపై ఆర్ఎస్ఎస్ నేత**
- **ఇంద్రేష్ కుమార్ కామెంట్స్**

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
ఇటీవల బీజేపీకి కేంద్రంలో తక్కువ సీట్లు రావడం పట్ల సమీక్ష కొనసాగుతోంది. ఈ అంశంపై ఆర్ఎస్ఎస్ నేత ఇంద్రకుమార్ స్పందించారు. బీజేపీకి ఈ ఎన్నికల్లో 400 సీట్లు వస్తాయనుకుంటే కేవలం 241 సీట్లు మాత్రమే వచ్చాయి. బీజేపీ నేతల అహంకారాన్ని రాముడు దించాడు అంటూ ఆయన వ్యాఖ్యానించారు. రాజస్థాన్ రాజధాని జైపూర్ సమీపంలోని కనోటాలో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నేత ఇంద్రేష్ కుమార్ మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో అధికార బీజేపీ పేలవమైన పనితీరును విమర్శించారు. అహంకారమే దీనికి

..మిగతా 2 లో



# ధరణి పోర్టల్ ప్రక్షాళనకు చర్యలు

- ధరణితో లక్షలాది కుటుంబాలు ఛిన్నాభిన్నం
- మంత్రి పొంగులేటితో సమావేశమైన ధరణి కమిటీ
- సిద్ధమవుతున్న ధరణి నివేదిక
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
ధరణి పోర్టల్ ను సామాన్యులకు అందుబాటులో ఉండేలా, పునర్వ్యవస్థీకరించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భూమికి సంబంధించిన ముఖ్యమైన చట్టాలన్నీ కలిపి ఒకే చట్టంగా రూపొందించాలని ధరణిపై ఏర్పాటైన కమిటీ సూచించిందని మంత్రి పేర్కొన్నారు. భూ వివాదాల పరిష్కారం కోసం రెవెన్యూ ట్రైబ్యునల్ ఏర్పాటు చేయాలని కూడా సిఫార్సు చేసిందన్నారు. సచివాలయంలో ధరణి కమిటీ సభ్యులు ఎం.కోదండ రెడ్డి, ఎం.సునీల్ కుమార్,

..మిగతా 2 లో

TS ICET

## ఐసెట్ ఫలితాలు
# విడుదల

91.92% శాతం అర్హత

..మిగతా 2 లో

# త్వరలో 13,000 కొత్త టీచర్ పోస్టులను భర్తీ చేస్తాం

- ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- నాణ్యమైన విద్యనందించాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
త్వరలో 13,000 కొత్త టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రైవేట్కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనందిస్తున్నట్లు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మంత్రి నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుతోనే సమాజంలో గౌరవం దక్కుందన్నారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలను పాఠశాలకు పంపించాలని కోరారు. రూ.600 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో

..మిగతా 2 లో

## పవన్ కల్యాణ్ కు
# పంచాయతీ రాజ్

- వంగలపూడి అనితకు హోంశాఖ
- నారా లోకేష్‌కు ఐటీ, విద్యాశాఖ
- నాదెండ్ల మనోహర్ కు పౌరసరఫరాలు
- పయ్యావుల కేశవ్ కు ఆర్థికశాఖ
- అచ్చెన్నాయుడుకు వ్యవసాయశాఖ
- ఏపీ మంత్రులకు శాఖల కేటాయింపు



**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్:**
ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మంత్రులకు శాఖల కేటాయింపులోనూ తన మార్క్ చూపించారు. పవన్ కల్యాణ్ కు ఏ శాఖ కేటాయించబోతున్నారని అందరూ ఆసక్తిగా గమనించారు. అయితే ఆయనకు పంచాయతీరాజ్ శాఖ దక్కింది. ఆంధ్రప్రదేశ్లో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలో మంత్రులకు శాఖల కేటాయింపు ప్రక్రియ శుక్రవారం మధ్యాహ్నం పూర్తయింది. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తుండగా.. ఆయన వద్ద లా అండ్ ఆర్డర్, పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ తోపాటు కొన్ని శాఖలు ఉన్నాయి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఉప ముఖ్యమంత్రి పదవితోపాటు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణ,

..మిగతా 2 లో



## సాంకేతిక రంగంలో ఏకఛత్రాధిపత్యానికి
# అంతం పలకాలి

**మొదటిపేజీ తరువాయి**

మోదీకి జెలెన్‌స్కీ వివరించినట్లు సమాచారం. గతేడాది మేలో హిరోషిమాలో జరిగిన జీ7 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా మోదీని జెలెన్‌స్కీ కలిశారు. రష్యాఉక్రెయిన్ మధ్య వివాదాన్ని చర్చలు, దౌత్యం ద్వారా పరిష్కరించుకోవాలని భారత్ ఇప్పటికే పలు మార్లు స్పష్టం చేసింది. మరోసారి అదే విషయాన్ని పునరుద్ఘాటిస్తూ, శాంతియుత పరిష్కారానికి భారత్ ఎల్లప్పుడూ మద్దతిస్తోందని మోదీ చెప్పారు.
మరోవైపు జీ7 శిఖరాగ్ర సదస్సు కోసం ఇటలీలోని అపులియాకు వెళ్లిన ప్రధాని మోదీ ఆ దేశ ప్రధాని జార్జియా మెలోని గౌరవప్రదంగా స్వాగతం పలికారు. సంప్రదాయంగా మోదీకి నమస్కరించి ఆయన్ను పలకరించారు. జీ7 సదస్సు కోసం వచ్చిన ఇతర దేశాధినేతలను కూడా మెలోనీ నమస్కారం చెబుతూ స్వాగతించారు. జీ7 శిఖరాగ్ర సదస్సు నేపథ్యంలో ఇప్పటికే పలువురు దేశాధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరిపిన మోదీ, అక్కడే పోప్ ఫ్రాన్సిస్‌ను ఆప్యాయంగా పలకరించారు. పోప్ ఫ్రాన్సిస్‌తోనూ మోదీ ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారని తెలుస్తోంది.





# త్వరలో 13,000 కొత్త టీచర్ పోస్టులను భర్తీ చేస్తాం

**మొదటిపేజీ తరువాయి**

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు చేపట్టామన్నారు. అందులో భాగంగా నల్లగొండ జిల్లాకు రూ.50 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. బ్రాహ్మణ వెల్లేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదులతో పాటు, డైనింగ్ హాల్, మరుదొడ్లను 15 రోజుల్లో పూర్తి చేయాలని అధికారుకు సూచించారు. బ్రాహ్మణ వెల్లేములకు త్వరలోనే రూ.ఐదు లక్షలతో ఇండ్లు కట్టిస్తామన్నారు. రూ.70 కోట్లతో రోడ్డు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టులో మూడు నెలల్లో నీళ్లు నింపి, డిసెంబర్ లోగా పూర్తి చేసి సాగునీటి అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన మాట్లాడుతూ.. రెండు మూడు రోజుల్లో జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పనులను పూర్తి చేస్తామని తెలిపారు. రెండు జత యూనిఫామ్ స్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ చందనా దీప్తి ,డీఈవో భిక్షపతి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, బ్రాహ్మణ వెల్లంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. టాయిలెట్స్ ను తనిఖీ చేశారు.
బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ నీటితో నింపుతాం
నల్లగొండ జిల్లా నార్కెట్పల్లి మండలం తన సొంత గ్రామం బ్రాహ్మణ వెల్లేములలో ఉన్న ఏఎంఆర్ ప్రాజెక్టులు భాగమైన బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టును నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి మంత్రి కోమటి రెడ్డి వెంకట్డ్డి పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రాహ్మణ వెల్లేముల పూర్తి చేయాలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్రెడ్డి బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు పూర్తి చేయడానికి కృత నిశ్చయంతో ఉన్నారని, అందులో భాగంగానే డిసెంబర్ లోగా బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టును పూర్తి చేసి 65 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. మూసి ప్రక్షాళనతో నల్లగొండ జిల్లాను పూర్తిగా శాశ్వతంగా ఫ్లోరైడ్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని తెలిపారు. 40 వేల కోట్లతో మూసి ప్రక్షాళనకు కంకణం కట్టుకున్నట్లు తెలిపారు. ఆరు నెలల్లో మూసి సీవరేజ్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. మూడున్నరేండ్లలో మూసిని స్వచ్ఛమైన నదిగా తీర్చిదిద్దుతామని మంత్రి వెల్లడించారు

# ముందుమాట ఎఫెక్ట్

**మొదటిపేజీ తరువాయి**

తీవ్ర నిర్లక్ష్యం వహించారు. బుధవారం పుస్తకాలను విద్యార్థులకు అందజేస్తున్న సమయంలో ముందు మాటలోని తప్పులను చాలాచోట్ల ఉపాధ్యాయులు గుర్తించి విద్యాశాఖ దృష్టికి తీసుకొచ్చారు.
తొలుత ఆ పేజీని చించేయాలని ఆదేశించిన అధికారులు తమ నిర్ణయాన్ని మార్చుకున్నారు. ఆ పేజీని తొలిగిస్తే దాని వెనుకున్న వందేమాతరం, జాతీయ గీతం, ప్రతిజ్ఞ లేకుండా పోతాయి. అప్పుడు మరిన్ని విమర్శలు వస్తాయని భావించారు. దాంతో పిల్లలకిచ్చిన, ఇవ్వని పుస్తకాలన్నీ వెనక్కి తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన డీఈఓలను ఆదేశించారు. వాటిని మండల వనరుల కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఆ పేజీ మొత్తం కనిపించకుండా స్టిక్కర్ వేసి అందజేయనున్నారు. తెలుగు వర్క్ బుక్స్‌నూ వెనక్కి తీసుకుంటున్నారు.



# ధరణి పోర్టల్ ప్రక్షాళనకు చర్యలు

**మొదటిపేజీ తరువాయి**

మధుసూదన్లతో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమావేశమయ్యారు. ఎలాంటి అధ్యయనం చేయకుండా గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు భూ సమస్యలతో చిన్నాభిన్నం అయ్యాయని మంత్రి పేర్కొన్నారు. దీంతో ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారన్న ఆయన, వాటిని పరిష్కరించేందుకు కాంగ్రెస్ సర్కార్ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.
ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ధరణిని ప్రక్షాళన చేసేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ పోర్టల్ అమలు కారణంగా వచ్చిన సమస్యలను పూర్తిగా అధ్యయనం చేసేందుకు ఐదుగురు సభ్యులతో కమిటీ వేశామన్నారు. ఈ కమిటీ ఇచ్చిన సిఫారసులపై సమావేశంలో చర్చించామని, కమిటీ తుది నివేదిక ప్రభుత్వానికి ఇచ్చే ముందే అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.
ఇటీవల ఖమ్మం జిల్లాలో పర్యటించినప్పుడు ప్రతీ గ్రామంలో సుమారు 200 కుటుంబాలు భూ సమస్యలను ఎదుర్కొంటున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. భూ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడానికి ధరణి పోర్టల్ను పునర్వ్యవస్థీకరించి, చట్టాల్లో మార్పులు చేసేందుకు ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టామని మంత్రి వెల్లడించారు. ధరణి కమిటీ నిపుణులు, అధికారులతో చర్చించడంతో పాటు 18 రాష్ట్రాలలోని ఆర్ఓఆర్ యాక్ట్ను క్షుణ్ణంగా పరిశీలించిందని మంత్రి తెలిపారు.
భూ వివాదాల పరిష్కారం కోసం రెవెన్యూ ట్రైబ్యునల్‌లను ఏర్పాటు చేయాలని, భూమికి సంబంధించిన ముఖ్యమైన చట్టాలను కలిపి ఒకే చట్టంగా రూపొందించాలని కమిటీ సూచించినట్లు మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం పార్ట్‌బిలో ఉంచిన భూ సమస్యలను మరింత వేగంగా పరిష్కరించేందుకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు.

# మీ అహంకారం వల్లే 241 సీట్లు



**మొదటిపేజీ తరువాయి**

కారణమని దుయ్యబట్టారు. 'రాముడిపై భక్తిని ప్రదర్శించి, అహంకారంతో ఉన్న పార్టీని 241 వద్ద రాముడు నిలిపివేశాడు. అయితే అది అతిపెద్ద పార్టీగా అవతరించింది' అని అన్నారు. మరోవైపు ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్‌ను కూడా ఇంద్రేష్ కుమార్ లక్ష్యంగా చేసుకున్నారు. వారు రాముడికి వ్యతిరేకమని విమర్శించారు. రాముడ్ని వ్యతిరేకించిన వారిలో ఎవరికీ అధికారం దక్కలేదని తెలిపారు. వారందరినీ (భారత కూటమి) కలిపి నంబర్ టూగా రాముడు ఉంచాడని అన్నారు. 'రాముడిపై విశ్వాసం లేని వారిని ఏకంగా 234 వద్ద ఆయన నిలిపివేశారు. దేవుడి న్యాయం నిజం, ఆనందదాయకం' అని వ్యాఖ్యానించారు

# ఐసెట్ ఫలితాలు విడుదల

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో 202425 విద్యా సంవత్సరంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు జూన్ 5, 6 తేదీల్లో నిర్వహించిన ఐసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. హైదరాబాద్‌లోని రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఉన్నతాధికారులు ఈ ఫలితాలను విడుదల చేశారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాల్ని ఎంటర్ చేసి ర్యాంక్ కార్డుని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. తెలంగాణ ఐసెట్‌కు 86,156 మంది దరఖాస్తు చేసుకోగా.. 77,942 మంది పరీక్ష రాశారు. వీరిలో 71,647 మంది (91.92%) అర్హత సాధించినట్లు టీజీ ఐసెట్ కన్వీనర్ వెల్లడించారు. వీరిలో 66,104మంది లోకల్ కేటగిరీలో, 5,543 మంది నాన్ లోకల్ కేటగిరీలో క్వాలిఫై అయినట్లు తెలిపారు.

TELANGANA STATE COUNCIL OF HIGHER EDUCATION
TS ICET

# పుట్టిన 52రోజులకే ఆధార్ కార్డు

**- చిన్నారికి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
పుట్టిన 52రోజులకే ఆ చిన్నారి ఆధార్ కార్డు పొంది అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. నిజామాబాద్‌కు చెందిన అనూష, అన్వేష్ దంపతుల కుమార్తె ఆద్య అతిచిన్న వయసులోనే ఈ ఘనతను సొంతం చేసుకుంది. దీంతో ఆ పాప ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది. అంతర్జాతీయ స్థాయిలో తమ కుమార్తె గుర్తింపు తెచ్చుకోవడం పట్ల చిన్నారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇది తమకు గర్వంగా ఉందని చెబుతున్నారు. ఈ సందర్భంగా వీరిని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అభినందించారు.



# పవన్ కల్యాణ్ కు పంచాయతీ రాజ్

మొదటిపేజీ తరువాయి

అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలను కేటాయించారు. నారా లోకేష్ కు మానవ వనరుల అభివృద్ధి ఐటి, ఆర్టీజి శాఖలను కేటాయించారు. మరో సీనియర్ నేత కింజరాపు అచ్చెం నాయుడుకు వ్యవసాయ, కో - ఆపరేషన్, మార్కెటింగ్, పశుసంవర్ధక, మత్స్యకార శాఖలను కేటాయించారు.

- పవన్ కళ్యాణ్ (ఉప ముఖ్యమంత్రి)- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి & గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ,
- నారా లోకేష్- సైన్స్ & టెక్నాలజీ మానవ వనరుల అభివృద్ధి; IT ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్, RTG
- కింజరాపు అచ్చన్నాయుడు- వ్యవసాయం; సహకారం, మార్కెటింగ్, పశు సంవర్ధక, డెయిరీ డెవలప్‌మెంట్ & ఫిషరీస్
- కొల్లు రవీంద్ర- మైన్స్ & జియాలజీ: ఎక్సైజ్
- మనోహర్- ఆహారం మరియు పౌర సరఫరాలు; వినియోగదారుల వ్యవహారాలు
- నారాయణ- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంట్
- అనిత- హోం వ్యవహారాలు & విపత్తు నిర్వహణ
- సత్య కుమార్ యాదవ్- ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం & వైద్య విద్య
- నిమ్మల రామానాయుడు- జలవనరుల అభివృద్ధి
- మహమ్మద్ ఫరూక్- మైనారిటీ సంక్షేమం
- ఆనం రాంనారాయణ రెడ్డి- ఎండోమెంట్స్
- పయ్యావుల కేశవ్- ఆర్థిక; ప్రణాళిక, వాణిజ్య పన్నులు & శాసనసభ
- అనగాని సత్య ప్రసాద్ రాబడి, రిజిస్ట్రేషన్ & 



స్టాంపులు
- కొలుసు పార్థసారథి-హౌసింగ్, ఐఅండ్ పీఆర్
- గొట్టిపాటి రవి కుమార్- ఎనర్జీ
- కందుల దుర్గేష్- పర్యాటకం, సంస్కృతి & సినిమాటోగ్రఫీ
- గుమ్మడి సంధ్యా రాణి- స్త్రీలు & శిశు సంక్షేమం; గిరిజన సంక్షేమం
- బీసీ జనార్ధన్ రెడ్డి- రోడ్లు & భవనాలు;
- టి.జి. భరత్- ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ & ఇన్వెస్ట్‌మెంట్స్ ఇండస్ట్రీస్ & కామర్స్; ఆహార తయారీ
- సవిత - బీసీ సంక్షేమం; ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం; చేనేత & వస్త్రాలు
- డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి- సామాజిక సంక్షేమం; వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్ సంక్షేమం; సచివాలయం & గ్రామ వాలంటీర్
- వాసంశెట్టి సుభాష్- లేబర్, ఫ్యాక్టరీలు, బాయిలర్స్ & ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్
- కొండపల్లి శ్రీనివాస్- ఎంఎస్ఎంఈ, ఎస్ఈఆర్పీ
- మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి- రవాణా; యువత & క్రీడలు

# స్కిల్ ఈజ్ ఫర్ ఎవర్... అదే మనకు శ్రీరామ రక్ష

- నైపుణ్యాలతోనే ఏ రంగంలోనైన రాణించగలుగుతాం
- అందుకే యువతకు ఐటీ స్కిల్‌లో శిక్షణనిస్తున్నా
- ఐటీ కంపెనీ వ్యవస్థాపకులు సాయి శ్రీవంత్ టాటాతో స్పెషల్ చిట్ చాట్

**పనిచేసేది సాఫ్ట్‌వేర్ రంగమే అయినా... అందరిలా నాలుగు గోడలకు పరిమితం కాలేదు. తనకున్న నైపుణ్యాలను పది మందికి పంచుతున్నాడు. కొత్తగా ఈ రంగంలోకి అడుగుపెట్టాలని కలలు గానే వారికి తగిన శిక్షణతో వృత్తిలో ప్రావీణ్యాన్ని పొందేలా చేదోడుగా నిలుస్తున్నాడు. అక్కడితో ఆగిపోకుండా... తనకు తోచిన విధంగా ఉద్యోగ అవకాశాలను అందించి అండగా నిలుస్తున్నాడు. ఎక్కడి నుంచో వచ్చి అమీర్‌పేట్ గల్లీలో కోచ్ సెంటర్ల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా ఐటీ నిపుణులుగా తీర్చిదిద్దుతున్నాడు. సొంతంగా సాఫ్ట్‌వేర్ కంపెనీని ప్రారంభించి తన కంపెనీ ద్వారానే స్కిల్ డెవలప్‌మెంట్‌కు అవసరమైన సహకారం అందిస్తున్నాడు. స్కిల్ ఈజ్ ఫర్ ఎవర్ అంటూ యువతలో నైపుణ్యాలను పెంపొందిస్తూ సమాజానికి సేవలు అందిస్తున్నాడు. సేవలోనే బాధ్యతయుతంగా వ్యవహరిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న స్టెప్‌టెక్ ఐటీ, ట్రోవ్ సొల్యూష్యన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల వ్యవస్థాపకులు సాయి శ్రీవంత్ టాటాతో విశాలభారతి చిట్‌చాట్.**

TROVE SOLUTION



**కరస్పాండెంట్ : మీ నేపథ్యం, ఐటీ రంగంలోకి ఎలా అడుగుపెట్టారు.?**
**సాయి శ్రీవంత్:** నాకు చిన్నప్పటి నుండి టెక్నాలజీ పట్ల ప్రత్యేకమైన ఆసక్తి ఉండేది. ఈ ఆసక్తియే ఈ రంగంలోకి అడుగుపెట్టేలా చేసింది. అలా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత పలు కంపెనీలలో పని చేసిన అనుభవంతో 2022లో స్టెప్ టెక్ ఐటీ ప్రైవేట్ లిమిటెడ్ సాఫ్ట్‌వేర్ కంపెనీని ప్రారంభించాను. ఈ రంగంలోకి అడుగుపెట్టే సమయంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నాను. ముఖ్యంగా ఈ రంగంలో ఉండాల్సిన నైపుణ్యాలు, అప్‌కమింగ్ టెక్నాలజీ, స్కిల్ అప్‌గ్రేడేషన్ వంటి విషయాల్లో కనీసం మార్గదర్శనం చేసే వారు లేకుండే. అలాంటి వాతావరణంలో పెరుగుతూ ఎన్నో సవాళ్లను అధిగమించాను. అదే ఈ రంగంలో తనలాంటి వారికి సాయం చేయాలనే ఆలోచనకు కారణమైంది. అందుకే సొంతంగా సాఫ్ట్‌వేర్ కంపెనీని ఏర్పాటు చేసిన... బేసిక్ నుంచి నిష్ణాతులైన టెక్నోగ్రాట్లను ఈ రంగంలోకి తీసుకువచ్చేలా విద్యార్థులకు శిక్షణ, ఉపాధి అవకాశాలతో ఐటీ సేవలు అందిస్తున్నాం.

**కరస్పాండెంట్ : స్టెప్‌టెక్ ఐటీతోపాటు గతేడాది ప్రారంభించిన ట్రోవ్ సొల్యూష్యన్ ద్వారా ఎలాంటి సేవలు అందిస్తున్నారు. ?**
**సాయి శ్రీవంత్:** సాంకేతిక రంగంలో పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాలను పెంపొందించడం నా ప్రధాన లక్ష్యం. అందుకే స్టెప్ టెక్ సంస్థతోపాటు గతేడాదిలో ట్రోవ్ సొల్యూషన్స్‌ను ప్రారంభించాను. ఈ సంస్థ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లోనే వినూత్నమైన విధానంలో విస్తరిస్తున్నాం. ఆనతి కాలంలోనే విభిన్నమైన ప్రాజెక్టులను చేపడతూ శరవేగంగా ట్రోవ్ ఐటీ రంగంలో దూసుకుపోతుంది. ప్రస్తుతం ఈ రంగంలో ఉన్న ఇండస్ట్రీ గ్యాప్‌ను ట్రోవ్ ద్వారా భర్తీ చేస్తూ అవకాశాలను అందిపుచ్చుకుంటున్నాం. ఇప్పటికైతే ఐటీ రంగంలోకి వచ్చే వారికి తమ సంస్థలు ఒక గేట్ వేలా పనిచేస్తున్నాయి.

**కరస్పాండెంట్ : నైపుణ్యాలను పెంపొందించాల్సిన అవసరం ఎందుకు వచ్చింది.?**
**సాయి శ్రీవంత్:** ఏ రంగంలోనైనా స్థిరపడాలంటే తెలివితేటలే పునాదిగా పనిచేస్తోంది. కానీ ఆ రంగంలో రాణించాలంటే మనకున్న నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగులు పెడుతూనే ఉండాలి. అలా ఉన్నప్పుడే ఏ రంగంలోనైనా ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ నిలబడే శక్తిసామర్థ్యం ఏర్పడుతుంది. ఇప్పుడున్న టెక్ యుగంలో అవకాశాలను అందుకోవడం సులభమే కానీ... ఆ అవకాశాన్ని నిలుపుకొని నిలబడాలంటే నైపుణ్యాలు అవసరం. అందుకే తన వద్దకు వచ్చే వారికి స్కిల్ డెవలప్‌మెంట్ చేసుకోవాలని సూచిస్తాను. అందుకే వివిధ స్వచ్ఛంద సంస్థలతో కలిసి నిరుద్యోగ యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందిస్తూ వారిని నిష్ణాతులుగా మారేందుకు అవసరమైన గైడెన్స్ ఇస్తున్నాను. తద్వారా వారికి ఉద్యోగ అవకాశాలు దక్కించుకోవడమే నా ప్రధాన లక్ష్యం. ప్రస్తుతం వెనుకబడిన ప్రాంతాల్లోని విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించే ప్రాజెక్ట్‌పై పనిచేస్తున్నాను. ఈ ప్రాజెక్ట్ ద్వారా వారికి అత్యుత్తమ శిక్షణ ఇస్తున్నా. వారికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో అత్యున్నతమైన అవకాశాలు పొందేందుకు కావాల్సిన ప్రోత్సహించాలని నైపుణ్యాలను పెంపొందించడానికి కృషి చేస్తున్నా.

**కరస్పాండెంట్ : మీ భవిష్యత్తు ప్రణాళికలేమిటి?**
**సాయి శ్రీవంత్:** సమాజంలోని ప్రతిభావంతులను ప్రోత్సహించడం, సహజంగా వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి, వారికి అవసరమైన నైపుణ్యాలను అందించడమే లక్ష్యంగా భవిష్యత్ ప్రణాళికలను ఇప్పటి నుంచే అమలు చేస్తున్నాను. అందులో భాగమే ఈ స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిషియేషన్. ఈ లక్ష్య సాధనలో భాగంగా నా ప్రాజెక్టులు, సంస్థలు ముందుకు సాగుతున్నాయి. విద్యార్థులకు ఇచ్చే శిక్షణ, పెంపొందించే నైపుణ్యాలతో వారు సాధించే విజయాలే మరింత బాధ్యతయుతంగా వ్యవహరించేలా నాకు ప్రేరణ కలిగిస్తాయి. అదే నాకు సంతోషానిస్తుంది కూడా. నా కృషి అనేక మందికి ఆదర్శంగా ఉంటే, అదే ఆనందం. సమాజంలో మార్పు తీసుకు రావాలనే నా ఆశయానికి కొంతైనా ప్రతిఫలం దొరికినట్లేనని భావిస్తాను.

# ఉద్యోగుల ఆత్మీయుడు... సేవలో ఆపద్భాందవుడు

- స్వరాష్ట్ర సాధనలో ఆయనది ఆలుపెరగని పోరు
- ఉద్యమానికి అండగా నిలుస్తూ... ఉద్యోగ సంఘాల్లో క్రియాశీలక పాత్ర
- సాధారణ ఉద్యోగి స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి ఉద్యమకారుడిగా ఎదిగిన ముజీబ్ ప్రస్థానం
- టీఎన్జీవో సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవం
- ఉద్యోగుల పక్షాన నిలిచినందుకు దక్కిన అరుదైన గౌరవం



**2011 నుండి ఉద్యోగులు, బడుగు, బలహీన వర్గాలు, అనాథలు, ఆపన్నులు, నిరుద్యోగులు, సాయంకోరి వచ్చే వారికి ఆశాధీపంగా తెలంగాణ నాన్ గెజిటెట్ ఆఫీసర్స్ హైదరాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎస్ఎం హుస్సేన్(ముజీబ్) నిలుస్తారు. ఉద్యమ నాయకుడి, ఉద్యోగి సన్నిహితుడిగా గుర్తింపు పొందిన ముజీబ్ సేవలను మెచ్చిన ఆయన్ను టీఎన్జీవో సంఘం ప్రధాన కార్యదర్శిని చేసింది. చేస్తున్న పనిలో అంకిత భావం, పది మందికి మంచి చేయాలనే సంకల్పం, నిత్యం ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తూ ఉద్యోగులకు అత్యంత ఆత్మీయుడిగా, సేవలో ఆపద్భాందవుడైన టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి ముజీబ్‌తో విశాలభారతి ప్రత్యేక కథనం.**



### తెలంగాణలో ఉద్యోగులకు ఉన్నత స్థితి

తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు చురుకైన పాత్రను పోషించారు. అప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వం కూడా అక్రమ నిర్బంధాలు, కేసులు, బెదిరింపులు చేసినా.. మొక్కవోని ధైర్యంతో ముందుకు పోయారు. స్వామీగౌడ్ మార్గదర్శకత్వంలో పోరాటాల్లో పాల్గొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని వర్గాలు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. వందలాది మంది ప్రాణ త్యాగాలతో ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నా... అప్పట్లో తెలంగాణ ఉద్యోగులు హేళనకు గురయ్యేవారు. అలాంటి సమయంలోనే ఉద్యోగ సంఘాలతో కలిసి ఉద్యమస్ఫూర్తిని నింపారు. ఇవాళ స్వరాష్ట్రంలో తలెత్తుకొని బతుకుతున్నాం. దీనికంతటికీ కారణం ఉద్యోగులకు ప్రభుత్వాలు ఇస్తున్న ప్రాధాన్యతతోనే సాధ్యమైందంటారు. గత ప్రభుత్వం నుంచి ఈ ప్రభుత్వం వరకు ఉద్యోగుల పక్షాన నిలుస్తూనే ఉన్నాయి. అందుకే తెలంగాణ ఉద్యోగులుగా చెప్పుకోవడానికి ఇప్పటికీ గర్వంగానే ఉందంటారు.

### స్వామినాథన్ సిఫార్సులపై పోరాటం

తెలంగాణ వచ్చిన కొత్తలో తెలంగాణ చెందిన 1000 మంది ఫోర్త్ క్లాస్ ఉద్యోగులను ఏపీ కేటాయించారు. ఉద్యోగులు తీవ్రంగా ప్రతిఘటించారు. నాలుగో తరగతి ఉద్యోగాలు జిల్లా కేడర్ కింద ఉన్నాయి. వాళ్లను జిల్లా కూడా దాటించలేరు. కానీ అలాంటిది వేరే రాష్ట్రానికి ఎలా పంపుతారని తీవ్రంగా పోరాటం చేశారు. 100 మంది ఉద్యోగులు ఆత్మహుతికి సిద్ధమయ్యారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ దగ్గరకు పోయి సమస్యను వివరించడంలో ముజీబ్ కీలక పాత్రను పోషించారు. ఇరువురు సానుకూలంగా స్పందించడంతో సూపర్ న్యూమరరీ పోస్టులను క్రియేట్ చేసి వారికి న్యాయం చేద్దామని హామీ ఇచ్చారు. వారిని తిరిగి తెలంగాణకు తీసుకొచ్చేందుకు చేసిన సుధీర్ఘ పోరాటం ఫలించింది. ఇప్పటికీ కొంత మంది ఉద్యోగుల ఫైల్స్ పెండింగ్‌లోనే ఉండగా... ఇప్పటికీ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వంతో సంప్రదింపులు కొనసాగిస్తూనే ఉన్నారు.

### టీఎన్జీవోతో ఆత్మీయ అనుబంధం

స్వామీ గౌడ్ జనరల్ సెక్రెటరీగా ఉన్న సమయంలో ముజీబ్ టీఎన్జీవో కార్యవర్గంలోకి అడుగుపెట్టారు. మొదటగా ప్రచార కార్యదర్శిగా బాధ్యతలను భుజనా వేసుకున్నారు. అప్పగించిన పనిని 100 శాతం కచ్చితత్వంతో పూర్తి చేసే ఆయనకున్న వ్యక్తితత్వమే అనతి కాలంలోనే రాష్ట్ర స్థాయి ఉద్యోగ సంఘాల నాయకుడిగా గుర్తింపు తెచ్చిపెట్టింది. ఉద్యోగుల మద్దతుతో 2011లో మొదటిసారి టీఎన్జీఓఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటివరకు వరుసగా 5 సార్లు అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ఎంతవరకైనా వెళ్లగలిగే ఆయన మనస్తతత్వమే ఆయన్ను టీఎన్జీవో సెంట్రల్ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవం చేసింది. తనలో ఉన్న ఆ సామర్థ్యం, ఉద్యోగుల పక్షాన నిలుస్తూ చూపే నాయకత్వ పటిమతోనే ఇప్పటికీ ఉద్యోగులు ఏకగ్రీవంగా ఎన్నుకుని మద్ధతు తెలుపుతుంటారు.

### ఉద్యోగుల క్రీడా ఉత్సవాలు

తెలంగాణ రాష్ట్రం వచ్చాక టీఎన్జీఓఎస్ తరఫున 2014 నుంచి హైదరాబాద్ లో ఉద్యోగుల కోసం క్రీడా ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకలను అట్టహాసంగా నిర్వహించడంలో ముజీబ్ ప్రత్యేక చొరవ తీసుకుంటారు. ఎల్బీ స్టేడియం, జింఖానా మైదానంలో పోటీలను నిర్వహించి క్రీడా ఉత్సవాల్లో ఉద్యోగులు చురుగ్గా పాల్గొనే ప్రోత్సహిస్తారు. పోటీలతోపాటు బహుమతుల పంపిణీ కార్యక్రమం కూడా వైవిధ్యంగానే నిర్వహించడంలో ముజీబ్ తీసుకునే చొరవ ఆయన గుర్తింపు మరింత పెంచుతూనే ఉంటుంది. సమాజం కోసం సేవలు అందించే వారిని భిన్న వర్గాల నుంచి ఎంపిక చేసి వారిని ఘనంగా సన్మానించి గౌరవిస్తారు.

### టీఎన్జీవో ద్వారా సంక్షేమ కార్యక్రమాలు

టీఎన్జీఓఎస్ కార్యవర్గం అన్ని మతాల సమ్మేళనం. ఏటా రంజాన్, బోనాలు, క్రిస్మస్, దసరా పండుగల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారు. గత 7 సంవత్సరాలుగా బల్కంపేట ఎల్లమ్మ దేవాలయంలో కల్యాణ వేడుకలను ఘనంగా చేస్తున్నారు. అలాగే లాల్ దర్వాజ బోనాల సందర్భంగా పాల్గొంటున్నారు. రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం, దసరా సమయంలో అలయ్ బలయ్, క్రిస్మస్ సందర్భంగా అనాథలకు దుస్తులు, స్వీట్లు, కేకులు పంపిణీ చేయడం వంటి ఎన్నో కార్యక్రమాలతో టీఎన్జీవోకు అరుదైన గుర్తింపు తీసుకువచ్చారు. వీటితోపాటు టీఎన్జీవో తరఫున కింది స్థాయి ఉద్యోగుల పిల్లల స్కూల్ ఫీజులు, పెండ్లిలకు సాయం, అంత్యక్రియలకు ఖర్చులను అందించడం వంటి ఎన్నో వినూత్న కార్యక్రమాలను ముజీబ్ నేతృత్వంలో అమలు అవుతున్నాయి. అలాగే ఎవరైనా సాయం కావాలని వచ్చినా వారికి చేతనైన సాయం అందించడంలో ముజీబ్ ముందు వరుసలో ఉంటారు. టీఎన్జీఓఎస్ తరఫున నిరుద్యోగ యువతకు ఉద్యోగ నైపుణ్య శిక్షణ ఇప్పించడం కూడా టీఎన్జీవో సేవా కార్యక్రమాల్లో ఒకటిగా మారింది. అలా ఇప్పటివరకు దాదాపు 1000 మందికి పైగా శిక్షణనిచ్చి... వారు ఉద్యోగాలుగా తీర్చిదిద్దడంలో ముజీబ్ చేసిన కృషి ఇప్పటికీ ఎంతో ప్రత్యేకం.

### పార్టీలకతీతంగా సన్నిహితుడు...

ఉద్యమ సమయం నుంచి పార్టీలకతీతంగా అన్ని పార్టీలతో సాన్నిహిత్యం కలిగి ఉండటం ముజీబ్ ప్రత్యేకత. ఇప్పటికీ మాజీ సీఎం కేసీఆర్ నుంచి ఇప్పటి సీఎం వరకు అంతా అందరికీ సుపరిచితుడే. ముఖ్యంగా ఉద్యోగుల పక్షాన నిలుస్తూ చేపట్టి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో ఆయనకు అన్ని పార్టీల మద్ధతును పొందగలిగారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ సూచన మేరకు రక్తదాన శిబిరాలు, దాంతోపాటు తలసేమియా బాధితుల కోసం తరచూ రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. అలాగే చెస్ట్, గాంధీ, ఉస్మానియా, క్యాన్సర్, నిలోఫర్ హాస్పిటల్స్ లో రోగులకు అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దాంతోపాటు ఆయా ఆస్పత్రులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు (కుర్చీలు, టెబుల్స్, మందులు,) అందజేయడంలో ముజీబ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కొవిడ్ సమయంలో 54 రోజుల పాటు సేవలు అందించడంతో అన్ని పార్టీల నాయకుల గుర్తింపును ముజీబ్ పొందారు.

### అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్

ప్రజాసేవ చేయడంలోనే తనకు నిజమైన సంతృప్తి ఉంటుందని ముజీబ్ చెబుతారు. తన తల్లిదండ్రుల స్ఫూర్తితో తోటి ఉద్యోగుల సహకారంతో ఇప్పటికీ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూనే ఉంటారు. పది మందికి సాయం అందించడం అంటే దేవుడిచ్చిన వరమేనంటారు. తల్లిదండ్రుల పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దాని బాధ్యతలను భార్య సీమ, కొడుకు సయ్యద్ అసదుద్దీన్‌కు అప్పగించి.. పూర్తి స్థాయి ఉద్యోగుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు, నిరుపేద కుటుంబాలకు సేవలు అందిస్తున్నారు. అనాథ ఆశ్రమంలో ఉండే పిల్లలకు ఏడాదికి సరిపోయేలా దస్తులు, నిత్యవసరాలను అందజేయడం, అలాగే బాగా నిరుపేద కుటుంబాలకు ప్రతినెల 4 వేల రూపాలయలతో నిత్యవసరాలను అందజేయడం, నిరుపేద పిల్లల స్కూల్ ఫీజులు, పేద కుటుంబాల్లో పెండ్లీలకు ఆర్థిక సాయం, వృద్ధులకు మందుల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అన్నదాన కేంద్రాలు, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తూ అందరికీ ఆపద్బాంధువుడిగా నిలుస్తుంటారు.

### ప్రభత్వ పరంగా ప్రోత్సాహం

టీఎన్జీఓఎస్ నేతగా నాకు అటెండర్ స్థాయి నుండి ముఖ్యమంత్రి వరకు ముజీబ్ సుపరిచుతుడే. పబ్లిక్ కార్యక్రమాల్లో భాగంగా గుర్తించి ఆప్యాయంగా పలకరించే లీడర్లు ఎంతో మంది ఉన్నారు. గత పదేళ్ల కాలంలో అనేక సందర్భాల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వెన్నుదన్నుగా నిలిచారు. సమస్యల పరిష్కారానికి వెళ్లిన ప్రతిసారి తమకు పూర్తి స్థాయి మద్ధతు దొరికేదంటారు ముజీబ్. వారి సహకారంతోనే ఎన్నో పెండింగ్ సమస్యలను పరిష్కరించుకున్నామంటారు. ఆస్పత్రుల పెద్దలు, సొసైటీలోని ముఖ్యుల అందిస్తున్న మద్ధతుతో కార్యక్రమాలు విజయవంతగా సాగుతున్నాయి. ఇప్పటివరకు తనకున్న పరిచయాలను వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడకుండా ఉండగలిగాడంటే ముజీబ్ వ్యక్తితత్వమే అందుకు నిదర్శనం.

### రాజకీయ ప్రవేశం

ఉద్యోగ వర్గాల్లో తనకున్న గుర్తింపుతో సమాజ సేవలో ఆయన చూపే చొరవను చూసి చాలా మంది తనను రాజకీయాల్లోకి ఆహ్వానించారు. ఓ జాతీయ పార్టీ ఏకంగా రాజేంద్రనగర్ నుంచి ఎమ్మెల్యే సీటు కూడా ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ ఆయనే తిరస్కరించారు.

> "నాతోటి ఉద్యోగుల మద్దతుతోనే వరుసగా ఐదు సార్లు జిల్లా అధ్యక్షునిగా, తాజాగా సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాను. ఇదే నా పని తీరు, సామర్థ్యానికి అసలైన నిదర్శనం. ఉద్యోగుల సమస్యలు తీర్చడానికి ఎంతవరకైనా పోరాడుతాను."

> "అటెండర్ నుండి ఆఫీసర్ వరకు తన దగ్గరకు సాయం కోసం వచ్చే వారికి తోచిన సాయం చేయడం, వారి సమస్యను పరిష్కరించడమే కర్తవ్యంగా భావిస్తాను."

> "తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర వెల కట్టలేనిది అన్నివర్గాల త్యాగాల పునాదులపైన తెలంగాణ నిర్మితమైంది."

> "తెలంగాణ సాధనలో యువకుల ఆత్మ బలిదానాలు నన్ను తీవ్రంగా కలిసి వేశాయి. ముఖ్యంగా నల్లగొండ జిల్లాకు చెందిన సునీత ఆత్మహత్య నా జీవితాన్నే మలుపు తిప్పింది."

> "ఉద్యమ నాయకుడు కేసీఆర్ అనంతర కాలంలో ముఖ్యమంత్రి కావడం తెలంగాణ దశ దిశలను మార్చివేసింది."

> "నా బలం.. నా బలగం అంతా ఉద్యోగులే. వారి మద్దతుతోనే నేనీ ఈ స్థాయిలో ఉన్నా. వారు నన్ను తమ కుటుంబ సభ్యునిగా భావిస్తారు."

> "ఉద్యోగుల నాయకుడు స్వామి గౌడ్ అన్న నాకు స్ఫూర్తి, మార్గదర్శి. తనను టీఎన్జీఓఎస్ కార్యవర్గంలోకి తీసుకొచ్చిన మహానుభావుడు. ఆయనే లేకుంటే నేను ఈరోజు ఈ స్థాయిలో ఉండేవాడిని కాదేమో. తెలంగాణ ఉద్యమం సమయంలో ఆయనతో కలిసి పనిచేసిన రోజులు నాకు చిరస్మరణీయాలు."




### సమాజ సేవ చేయాలనే స్ఫూర్తి

**స్వామీగౌడ్ అన్న స్ఫూర్తి ప్రధాత. ఆయనే ముజీబ్‌ను ముందుకు నడిపించారు. అన్ని విషయాల్లో తనకు మద్దతుగా, అండగా నిలిచి ప్రోత్సాహించారు. తెలంగాణ సాధించేందుకు క్షేత్రస్థాయిలో జరిగిన అనేక పోరాటాల్లో ఆయన ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఉద్యమంలో ఉద్యోగాలను ప్రాణాలను పణంగా పెట్టి పోరాటం చేశారు. 2013లో ఇందిరా పార్క్ దగ్గర ధర్నా కార్యక్రమంలో ఉండగా.. స్వామీ గౌడ్ అన్న పిలిచి ఉస్మానియా ఆస్పత్రికి వెళ్లమన్నాడు. అక్కడ నల్గొండకు చెందిన సునీత అనే అమ్మాయి తెలంగాణపై ప్రకటనను వెనక్కు తీసుకుందని కేంద్రం ప్రకటించడంతో పెట్రోల్ ఆత్మాహుతికి యత్నించిందని, వెళ్లి దగ్గరుండి చికిత్స అందేలా చూశాడు. అదే సంఘటన తన జీవిత పరమార్థాన్ని మార్చివేసిందంటారు ముజీబ్. సునీతను కలిసిన తర్వాత ఆమె చెప్పిన మాటలు ఇప్పటికీ తనకు గుర్తుకొస్తాయని, ఏ సేవా కార్యక్రమం నిర్వహించినా ఆమె ముఖమే ఇప్పటికీ గుర్తుకు వస్తుందంటారు. తెలంగాణ సాధనలో యువకుల ఆత్మ బలిదానాలు నన్ను తీవ్రంగా కలిచి వేశాయని, ఉద్యమ సమయంలో ప్రజల కష్టాలను దగ్గరనుండి చూశాననీ, అందుకే సమాజానికి ఏదైనా మంచి చేయాలనే నిర్ణయానికి వచ్చానని ముజీబ్ ఎప్పుడూ చెబుతుంటారు.**









# ధరణిలో దరఖాస్తులను తక్షణమే పరిశీలించాలి

- రాష్ట్ర భూపరిపాలనా విభాగం ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ ఉన్నత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ శశాంక
- అర్జీలపై తక్షణమే స్పందించాలి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** రాష్ట్ర భూపరిపాలనా విభాగం ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ శుక్రవారం సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ధరణి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణిలో భూసంబంధిత అంశాలపై దరఖాస్తుదారులు సమర్పించిన అర్జీలపై చేపట్టవలసిన చర్యలు తదితర అంశాల పై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర భూపరిపాలనా విభాగం ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ తో కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ ధరణిలో వివిధ మాడ్యూల్స్ కింద దాఖలైన దరఖాస్తులను తక్షణమే పరిశీలిస్తూ, యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా దరఖాస్తులకు సంబంధించి ఇప్పటికే క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిన వాటిని మూడు, నాలుగు రోజుల్లో పరిష్కరించాలని, ఏ ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్ లో లేకుండా వారం వ్యవధి లోపు అన్నింటినీ పరిష్కరించాలని స్పష్టమైన గడువు విధించారు. అపరిష్కృతంగా ఉన్న ధరణి దరఖాస్తులు, సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆర్డీఓలు, తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ఆర్డీఓ, తహసీల్దార్ లాగిన్లలోని పెండింగ్ దరఖాస్తులను వెంట వెంటనే పరిశీలిస్తూ క్లియర్ చేయాలన్నారు. అలసత్వానికి ఏమాత్రం తావు లేకుండా, దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదే విధంగా ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా భవన్" లో రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాకు సంబంధించిన అర్జీలను కూడా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీలపై చేపట్టిన చర్యల గురించి దరఖాస్తుదారునికి వివరాలు తెలియజేయడంతోపాటు, వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో పొందుపర్చాలని అన్నారు. అర్జీలపై తక్షణమే స్పందిస్తూ, సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రజావాణి కార్యక్రమం పట్ల ప్రజల్లో మరింత నమ్మకాన్ని పెంపొందింపజేయాలని తెలిపారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం కోసం చేపడుతున్న చర్యలకు సంబంధించి రోజువారీగా తనకు నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, ఆర్డీఓలు సాయిరాం, అనంత్ రెడ్డి, సూరజ్ కుమార్, వెంకట్ రెడ్డి, తహసీల్దార్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# కష్టపడి చదివితే జీవితాల్లో వెలుగులు

- సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న మంచాల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** కష్టపడి చదువుకుంటేనే విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని మంచాల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "జయశంకర్ బడిబాట" కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి , ఒకటవ తరగతి విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంచాల మండల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి మొదటి రోజున యూనిఫామ్ ,నోట్ బుక్స్ అందించడం హర్షించదగ్గ విషయం అన్నారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషి లో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని కోరారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ శక్తి సామర్థ్యాలను సృజనాత్మకతను వెలికితీయడానికి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడానికి ఇలాంటి బాలసభలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థుల ప్రదర్శించిన నాటకం బాలికల రక్షణ , ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత గురించి ఆమోగం అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ రాందాస్, స్పెషల్ ఆఫీసర్ తేజ్ సింగ్, మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి, సెక్రటరీ రాజ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి, ఝాన్సీ, సుగంధ, కో ఆప్షన్ నెంబర్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ గృహజ్యోతి అందించాలి

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి
- విద్యుత్ శాఖ అధికారికి వినతి పత్రం

**పటాన్ చెరు,విశాలభారతి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన గృహజ్యోతి పథకం అర్హులందరికీ అందేల చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు పట్టణ అధ్యక్షుడు కోల్కూరి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ డిఈ భాస్కర్ కు వినతి పత్రం అందజేశారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలో వేలాది మంది లబ్ధిదారులు గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ లబ్ధి పొందుతున్నారని చెప్పారు. నెలకు కోటి 24 లక్షల రూపాయల విద్యుత్ బిల్లులు మాఫీ జరుగుతోందని తెలిపారు. ఇందు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుతున్న అనేకమంది అర్హులు ఉన్నారని, ఎన్నికల కోడ్ ఉన్నందున వారు ఈ పథకానికి నోచుకోలేక విద్యుత్ బిల్లులు కడుతున్నట్టు తెలిపారు. అర్హులైన గుర్తించి వారికి గృహజ్యోతి పథకం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీసీసీ మాజీ కార్యదర్శి మతిన్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎస్.కే అతీక్, పట్టణ కార్యదర్శి అబ్దుల్లా పాషా, శ్రీనివాస్ ముదిరాజ్, హనుమంతు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్ల కాపరులు జాగ్రత్తలు తీసుకోవాలి

- సీఐ సత్యనారాయణ



**ఇబ్రహీంపట్నం , విశాలభారతి:** గొర్ల మందల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్ల కాపరులు, యజమానులను గుర్తు తెలియని దుండగులు బెదిరించి గొర్లను అపహరించేందుకు యత్నిస్తున్నారని అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇటీవల మందల నుంచి గొర్రెలను అపరించిన ఘటనలు చాలా ఉన్నాయని సిఐ పేర్కొన్నారు. దొంగలు మంద వద్దకు వచ్చి బెదిరిస్తే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలన్నారు. లేదా 8712662361,8712662419 ఈ నంబర్ కు సమాచారం ఇవ్వాలనీ విజ్ఞప్తి చేశారు.





# సామూహిక అక్షరాభ్యాసాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

- నూతన వాటర్ ట్యాంక్ పరిశీలించిన ఎమ్మెల్యే

**పటాన్ చెరు(అమీన్ పూర్),విశాలభారతి:** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్థానిక మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి నేతృత్వంలో నగదు బహుమతులు అందజేశారు. నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఆధునిక వసతులతో కూడిన మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం కృష్ణ బృందావన్ కాలనీలో నూతనంగా నిర్మించిన జలమండలి వాటర్ ట్యాంకును పరిశీలించారు. త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే మున్సిపల్ పరిధిలో ఐదు భారీ రిజర్వాయర్లు అందుబాటులోకి తీసుకొని వచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ ఎంపీపీ దేవానందం, జలమండలి జిఎం నారాయణ, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# నల్లగండ్లలో మహిళ దారుణ హత్య

- కత్తితో గొంతు కోసిన ఆటోడ్రైవర్
- హత్య కు అక్రమ సంబంధమే కారణమం..?
- హంతకుడు ఆటో డ్రైవర్ భరత్ గౌడ్ పోలీసుల అదుపులో

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. స్థానికంగా సంచలనం సృష్టించిన ఘటన నల్లగండ్ల లక్ష్మి విహార్ ఫేస్ 1 లో చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక సేడం ప్రాంతానికి చెందిన విజయలక్ష్మి(32) అనే మహిళ తన భర్త, పదేళ్ల కుమారుడితో కలసి లక్ష్మీ విహార్ ఫేజ్ 1లో నివాసం ఉంటుంది. స్థానిక అపర్ణ టవర్స్ లో వంటమనిషిగా పనిచేస్తుంది. భర్త కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాగా శుక్రవారం మధ్యాహ్నం విజయలక్ష్మి దారుణ హత్యకు గురైంది. ఓ దుండగుడు కత్తితో ఆమె గొంతు కోసి హతమార్చాడు. అనంతరం నిందితుడు చందానగర్ పోలీస్ స్టేషన్ లో లొంగిపోయినట్టు సమాచారం. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.అక్రమ సంబంధమే మహిళ హత్యకు కారణమని పోలీసుల ప్రాథమిక విచారణలో తెలింది. కాగా ఘటన స్థలికి చేరుకున్న క్లూస్ టీం ఆధారాలు సేకరించే పనిలో పడింది.ఐతే నిందితుడు లింగంపల్లికి చెందిన ఆటోడ్రైవర్ భరత్ అలియాస్ శ్రీనివాస్ గౌడ్ గా గుర్తించారు. ఐతే ఈ భరత్ గౌడ్ ఫైనాన్స్ కూడ నడిపిస్తుంటాడు. ఈ క్రమంలోనే మృతురాలు విజయలక్ష్మీ తమ్ముడు సునిల్ ఆటో కోనేందుకు గతంలో ఫైనాన్స్ ఇచ్చాడు. ఆ డబ్బుల విషయంలోనే ఇటీవల కొల్లూరు పోలీస్ స్టేషన్ లో భరత్ గౌడ్ కేసు పెట్టాడు. తర్వాత వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుకోని వారం క్రితమే కోర్టులో కేసు విత్ డ్రా చేసుకుంటానని హామి ఇచ్చినట్టు తెలుస్తుంది. అదలా ఉంచితే భరత్ గౌడ్ ఈరోజు విజయలక్ష్మిని నరికి చంపాడు. ఆమెను అంత దారుణంగా ఎందుకు హతమార్చాడు అనే విషయం తెలియాల్సి ఉంది. పోలీసులు ఆ కోణంలో ఆరా తీస్తున్నారు.



# టీబీజేపీపై నిర్మలా సీతారామన్ ప్రశంసలు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**
ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ 8 సీట్లలో గెలుపొందడంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రశంసించినట్లు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ తెలిపారు. ఢిల్లీలో శుక్రవారం ఆయన కేంద్ర మంత్రి నిర్మలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేకు తెలంగాణలో పార్టీ బలంగా పుంజుకొని 35.02 ఓటు షేర్ తో 8 సీట్లు సాధించడంతో తెలంగాణ బీజేపీని నిర్మల అభినందించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి విశేషంగా నిధులు కేటాయించి, అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కేంద్ర మంత్రిని ఎన్వీ సుభాష్ కోరారు. కాగా దీనిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. భవిష్యత్ లో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు తెలంగాణలో అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సూచించారని సుభాష్ వెల్లడించారు.

# ఏపీలో పించన్ల పెంపు హామీకి ఆమోదం తెలిపారు

- తెలంగాణలో ఆరు నెలలైనా ఊసేలేదు
- స్టేట్ ప్రెసిడెంట్ నియామకం హైకమాండ్ చూసుకుంటుంది
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలైనా హామీలు అమలుచేయడం లేదని, వారు చెప్పిన వంద రోజులు, ఆరు నెలల డెడ్ లైన్లు కూడా ముగుస్తూనే ఉన్నాయని, అయినా ఇప్పటి వరకు పట్టించుకోవడం లేదని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శలు చేశారు. ఢిల్లీలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను ప్రభుత్వం, ముఖ్యమంత్రికి మూడు రోజుల క్రితం లేఖ రాశానని అయినా పట్టించుకోలేదన్నారు. ఏపీలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన కొన్ని గంటల్లోనే ఐదు హామీలపై సంతకం పెట్టారని, వృద్ధాప్య పెన్షన్లను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతూ సంతకం పెట్టారని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో ఆరు నెలలైనా పించన్లపై ఎలాంటి ఊసు లేదని మండిపడ్డారు. ఈ విషయంలో పక్క రాష్ట్రాన్ని చూసి నేర్చుకోవాలని సూచించారు. ఏపీ రాష్టం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా ఇచ్చిన హామీలను చంద్రబాబు నెరవేరుస్తున్నారని ఏలేటి వివరించారు. చంద్రబాబు నాయుడు గతనెల పెన్షన్ కలిపి రూ.7 వేలు ఇస్తానన్నారని, ఇక్కడ రేవంత్ రెడ్డి ఆరు నెలల పెన్షన్ ను వృద్ధులకు ఇవ్వాలని మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు జీతాలు రావడం లేదని, వాస్తవానకి రేవంత్ వారి జీతాలు కూడా పెంచుతామన్నారని వివరించారు. ఇకపోతే ప్రభుత్వ పాఠశాలలో 1 తరగతి నుంచి 10 తరగతి వరకు పంపిణీ చేసే పుస్తకాలు విద్యార్థులకు ఇచ్చి మళ్ళీ తీసుకున్నారని, దీనివల్ల రాష్ట్ర ఖజానాపై మరింత భారం పడుతుందన్నారు. ఏపీలో గత ముఖ్యమంత్రి బొమ్మ ఉన్న పుస్తకాలు పిల్లలకు ఇచ్చారని, ఇక్కడ ఎందుకు రిటర్న్ తీసుకున్నారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర అధ్యక్షుడి మార్పుపై బీజేపీ హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని, ఎవరిని నియమిస్తుందనేది కూడా వారే చూసుకుంటారన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతిని చూశారని, అందుకే ప్రజలు తమవైపు ఉన్నారన్నారు. సర్కార్ పై వచ్చిన అవినీతి, అక్రమాల ఆరోపణలపై దర్యాప్తు, విచారణ సంస్థలు తేలుస్తాయని ఏలేటి వెల్లడించారు.

# దిక్కు దివాన లేని శాఖలా విద్యాశాఖ

- సీఎం విద్యాశాఖకు చేసింది గాడిద గుడ్డు
- బడిబాట మొదలైనా మంత్రిని నియమించలే
- మంత్రి ఉంటే పాఠ్య పుస్తకాల్లో తప్పలు దొర్లేవి కావు
- బీజేపీ అధికార ప్రతినిధి రాణిరుద్రమ



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖకు ఏమీ చేయలేదని, ఏదైనా చేసి ఉంటే గాడిద గుడ్డు మాత్రమే చేశాడని బీజేపీ అధికార ప్రతినిధి రాణిరుద్రమ ఎద్దేవాచేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణలో మద్యం శాఖకు మంత్రి ఉన్నారని, మరి విద్యాశాఖకు మంత్రి వద్దా అని ఆమె ప్రశ్నించారు. బడిబాట ఇప్పటికే మొదలైందని, కానీ ఈ శాఖకు రేవంత్ ఇంకా మంత్రిని నియమించలేదని మండిపడ్డారు. విద్యాసంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయని, పుస్తకాలపై గత ముఖ్యమంత్రి, పాత విద్యాశాఖ మంత్రి పేర్లు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు చూసి చెప్పే వరకు ఇవి బయటకు రాని పరిస్థితి ఉందని చురకలంటించారు. పర్యవేక్షణ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందనేందుకు ఇది నిదర్శనమన్నారు. విద్యాశాఖ ఒక దిక్కు దివాన లేని శాఖలా మారిందని రుద్రమ మండిపడ్డారు. విద్యాశాఖకు మంత్రి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని ఆమె పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వం రాగానే మద్యం శాఖకు మంత్రిని పెట్టారని, కానీ విద్యాశాఖ కు మాత్రం మంత్రిని నియమించలేదని ధ్వజమెత్తారు. వాస్తవానికి ప్రతి జిల్లాకు డీఈవో ఉండాలని, కానీ 26 జిల్లాలకు డీఈవోలే లేరని ఆమె ఘాటు విమర్శలు చేశారు. 62 డిప్యూటీ ఈవో పోస్టులకు ఒక్కరు కూడా డ్యూటీలో లేరని మండిపడ్డారు. 617 మండలాలకు ఎంఈవోలు ఉండాలని, కానీ కేవలం 17 మంది మాత్రమే ఎంఈవోలు ఉన్నారని, 598 మండలకు లేరని రాణిరుద్రమ పేర్కొన్నారు. పాఠశాలలలో మరుగుదొడ్లు కడిగేందుకు స్కావెంజర్లు లేక దుర్వాసనతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 22 వేల టీచర్ల పోస్టులు ఖాళీలుంటే నోటిఫికేషన్ ఇచ్చింది 11 వేల పోస్టులకే అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ లో విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించే అర్హులు ఎవరు లేరా అని రాణిరుద్రమ ప్రశ్నించారు.





# ఎన్నికల హామీలను నెరవేరుస్తాం

- ఎమ్మెల్యే శ్రీగణేష్
- నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ల పనులు పరిశీలన

**విశాలభారతి,కంటోన్మెంట్ :** కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డు 2 పరిధిలోని రసూల్ పూర సిల్వర్ కంపెనీ, నారాయణ జోపిడి ప్రాంతంలోని డబుల్ బెడ్ రూం ఇండ్ల పనులను పరిశీలించారు. అనంతరం శాసనసభ్యులు శ్రీగణేష్ మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను విడతల వారీగా నెరవేరుస్తానని, నాపై నమ్మకంతో నన్ను గెలిపించినందుకు, నాకు ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటాని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను పరిష్కారం చేసి తీరుస్తానని అన్నారు... అలాగే మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ సహకారంతో పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్దిదారులకు కేటాయింపులు చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్రి యాదవ్ నయీం, మల్లేష్, యాదగిరి, సంతోష్ యాదవ్, రమేష్,నగేష్,రాజు, ప్రభాకర్, నరసయ్య, సుధాకర్, వెంకటేష్,బాల్రాజ్, గోపి, యాదగిరి, నయీం, వహబ్,జరియాన, షమ్మి, నాసర్,గఫార్,చాంద్,భాష,సలీం, తదితరులు పాల్గొన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
జనరల్ న్యూస్
శనివారం, 15.06.2024
హైదరాబాద్





# ప్రతిపక్ష హోదాలో ప్రజల కోసం కొట్లాడుతాం

- తెలంగాణలో అదృశ్య శక్తులు మనుగడ కోసం ప్రయత్నాలు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి విశాల భారతి:** ప్రతిపక్షంలో ఉంటూ ప్రజల కోసం గళం విప్పి కొట్లాడుతామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్ లో ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాల సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు తెలంగాణ హక్కులపై విషం నూరిపోస్తున్నాడని.. చంద్రబాబు నాయుడు చేసే ప్రయత్నాలు సిద్ధించిన తెలంగాణలో సాగవు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మేఘ రెడ్డి బిఆర్ఎస్ పార్టీపై చేస్తున్న వ్యాఖ్యలను మానుకోవాలని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ నిధులతోనే కాంగ్రెస్ పార్టీ నెట్టుకొస్తుందని, ఇప్పటివరకు చేసింది ఏం లేదని ఎద్దేవా చేశారు. హైదరాబాదును కేంద్రపాలిత ప్రాంతం చేసే కుట్ర జరుగుతున్నాయని ఆరోపించారు. అనంతరం రామచంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. దశాబ్దాల కాలంగా జరగని అభివృద్ధి, కెసిఆర్ సహకారంతో నిరంజన్ రెడ్డి వనపర్తిని అభివృద్ధి కోసం పెద్దపీట వేశారన్నారు. ఈ సమావేశంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, అధ్యక్షులు గట్టు యాదవ్, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు (రామచంద్రాపురం), విశాలభారతి:** నియోజకవర్గంలోని ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని బాలాజీ గార్డెన్స్ లో ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ముదిరించిన ఫోటోగ్రాఫర్స్ ఐడి కార్డులు, నూతన ధరల పట్టికను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఫోటోగ్రాఫర్ల ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకున్నప్పుడే మనుగడ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, అసోసియేషన్ ప్రతినిధులు, ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.



# విప్లవ వ్యూహకర్త చేగువేరా

**వనపర్తి విశాల భారతి:** జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ప్రపంచ విప్లవం యువతరానికి స్ఫూర్తి డాక్టరు, ఇంజనీర్ చేగువేరా 96వ జయంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ.. అర్జెంటీనా విప్లవకారుడు డాక్టరు, ఇంజనీర్ విప్లవకారుడు బహుభాషా కోవిదుడు రచయిత కవి మేధావి దౌత్యవేత్త పరిపాలనాదక్షుడు వ్యూహకర్త గెరిల్లా యోధుడు క్యూబా విప్లవ కమ్యూనిస్టు మార్క్సిస్టు ఉద్యమ నేత విప్లవ చరిత్ర కథానాయకుడు విప్లవంలో విరబూసిన గెరిల్లా యుద్ధం మార్గదర్శకుడు విప్లవ ఉద్యమ నాయకుడు చేగువేరా అని అన్నారు. చేగువేరా వ్యక్తిగత ప్రయోజనాలను పదవులు హోదాలు పేరు ప్రతిష్టలు కోరుకోలేదు. అమెరికా లాటిన్ అమెరికా ప్రజలను ఆర్థిక రాజకీయ సాంఘిక దోపిడీ నుంచి విముక్తి చేయాలనుకున్నాడు అని అన్నారు. దోపిడీ తిరుగుబాటు పోరాటం విప్లవ సమానత్వం కమ్యూనిజం సోషలిజం అన్ని అంశాలను సైతం అర్థమయ్యేలా వివరించడం యుద్ధ క్షేత్రంలో ఏ మాత్రం బెరుకు లేకుండా చేగువేరా ప్రపంచ దేశాలకు ప్రపంచ పోరాటయోధుడు చేగువేరా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజచారి ,కవి శ్రేష్ఠుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ , జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు ,దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సహకారం ద్వారా ఆర్థిక సమృద్ధి..

- కేంద్ర మంత్రి అధ్యక్షత వహించిన సమావేశం

**చిగురుమామిడి, విశాల భారతి:** మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఫర్ కోపరేషన్ క్రిషన్ గుర్జాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కేంద్ర సహకార శాఖ భవిష్యత్తు ప్రణాళికలు, సహకార సంఘాల బలోపేతం గురించి చర్చించినట్లు స్టేట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రానున్న ఐదు సంవత్సరాల కాలంలో రెండు లక్షల నూతన మల్టీపర్పస్ కోపరేటివ్ సొసైటీస్ ని ఏర్పాటు చేస్తున్నట్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో పూర్తిస్థాయిలో కంప్యూటర్ కరణ చేపట్టినట్లు తెలిపినారు. కేంద్ర మంత్రి మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి కేంద్ర ప్రభుత్వం సహకార సంఘాలు వివిధ కార్యక్రమాలు చేపట్టడానికి వీలుగా మోడల్ బైలాసును ప్రతిపాదించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో కేంద్ర సహకార శాఖ అడిషనల్ సెక్రటరీ పంకజ్ కుమార్ బన్సల్, ఆనంద్ కుమార్, జాయింట్ సెక్రెటరీ కపిల్ మీనా డైరెక్టర్ కేంద్ర సహకార శాఖ నుంచి పాల్గొన్నట్లు డాక్టర్ శ్రీనివాస్ వివరించారు.



# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**పాలకుర్తి, విశాలభారతి:** మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆర్ఎంపీపీఎంపీ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షుడు పోగు శ్రీనివాస్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిట్యాల వేణు, బిర్రు సోమేశ్వర్ మాట్లాడుతూ.. ఆర్ఎంపీపీఎంపీ సమస్యలపై కలవగానే వెంటనే పరిష్కారానికి హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడులు జరగకుండా చర్యలు తీసుకుంటామని సీఎం తెలపడం హర్షనీయమన్నారు. ఆర్ఎంపీలకు గుర్తింపు సర్టిఫికెట్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఎంపీ, పీఎంపీలు సత్యనారాయణ, భార్గవ్ రాంబాబు, సోమన్న, రామ్మూర్తి, శ్రీనివాస్, వెంకన్న, పాషా, మధు, శ్రీనివాస్, నరేష్, సోమనారాయణ, శ్రీకాంత్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి సెంటర్ తనిఖీ చేసిన అధికారులు

**చిట్యాల, విశాలభారతి:** గుండ్రాంపల్లి, ఏపూర్, సుంకేనపల్లి అంగన్ వాడీ సబ్ సెంటర్ లని మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర విభాగం నుండి పర్యవేక్షణ బృందం తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో కుటుంబ సర్వే ని అంగన్వాడీలు, ఆశా వర్కర్లు విడివిడిగా చేసిన సర్వే వ్యత్యాసాలను పరిశీలించి గ్రామంలోని పలు కుటుంబాలని సర్వే చేసిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్ వాడీ సెంటర్ లలో అందిస్తున్న సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సక్కుబాయి,డైరెక్టర్ కార్యాలయ సిడిపిఓ జ్యోతి సూపర్వైజర్ ప్రభావతి, మునుగోడు సిడిపిఓ కవిత, ఏసిడిపిఓ వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ పథకంలో అవినీతి

**చిట్యాల,విశాలభారతి:** గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ పథకంలో జరిగిన అవినీతి పై చర్చ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. చిట్యాల ఉరుమడ్ల గ్రామంలో శుక్రవారం నాడు గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకు మిషన్ భగీరథ పథకం ప్రక్షాళన చేసి గ్రామంలో మిషన్ భగీరథ పథకం లో జరిగిన అవినీతి ని వెలికి తీసి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పంచాయతీ కార్యదర్శికి కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కొనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, ఉద్యమ నాయకులు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్, కురుపటి లింగయ్య, బొడ్డు శ్రీను, జనపాల శ్రీను, పాకాల దినేష్, మేడబోయున శ్రీనివాస్, గంగాపురం వెంకన్న, గుత్తా రవిందర్ రెడ్డి, రూపని యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# అప్పుల బాధ భరించలేక వ్యక్తి మృతి

**బాల్కొండ,విశాలభారతి:** అప్పుల బాధ భరించలేక వ్యక్తి మృతిచెందినట్లు భీమ్‌గల్ ఎస్సై హరిబాబు తెలిపారు.ఎస్సై హరిబాబు తెలిపిన వివరాల ప్రకారం భీమ్‌గల్ పట్టణానికి చెందిన మేడం నరేష్(50), అప్పులు బాగా కావడంతో అవి ఎలా తీర్చాలో తెలియక తీవ్ర మనస్థాపానికి గురై బుధవారం ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లిపోయి భీమ్‌గల్ గ్రామ శివారులోని అడ్డగుట్ట ఫారెస్ట్ ఏరియాలో చెట్టుకి ఉరివేసుకొని మృతి చెందాడు.మృతుని భార్య ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బోధించుటకు ఉపాధ్యాయులు కావలెను

- ప్రిన్సిపాల్ శంకర్ నాయక్



**సూర్యాపేట, విశాలభారతి:** ఇమాంపేట ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో గంటల ప్రతిపాదికన ఇంటర్మీడియట్ విద్యార్థులకు జువాలజీ, నీట్, ఎంసెట్ బోధించగల ఉపాధ్యాయులు తమ బయోడేటా తో పాఠశాలని శనివారం సందర్శించవలసిందిగా పాఠశాల ప్రిన్సిపల్ బి శంకర్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నాడు ఇంటర్వ్యూ మరియు డెమో నిర్వహించబడును అని పేర్కొన్నారు.



# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శ

- మాజీ ఎంఎల్ఏ వొడితల సతీష్ బాబు

**సైదాపూర్, విశాల భారతి** మండలంలోని బూడిదిపల్లి గ్రామానికి చెందిన దొనికెన రాజయ్య ఇటీవల మృతి చెందగా మాజీ ఎంఎల్ఎ వొడితల సతీష్ కుమార్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి మృతుని చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు సొమారపు రాజయ్య,బిల్లా వెంకట్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు పెరుమండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# లారీ బోల్తా ఇద్దరు మృతి

**గూడూరు, విశాలభారతి:** మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై తెల్లవారుజామున బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులపై మహబూబాబాద్ నుండి నర్సంపేటకు వెళ్తున్న వెదురు బొంగుల లారీ ఒక్కసారి గా అదుపుతప్పి బీభత్సం సృష్టించి ప్రయాణికుల మీద పడగా అక్కడికక్కడే పాపారావు CI గన్ మెన్, దేవేందర్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు చనిపోయారు. బోల్తా పడ్డ లారీని లేపడానికి స్థానిక పోలీసులు మరియు బాటసారులు నానా అవస్థలు పడ్డారు వీరు ఇద్దరు కూడా కొద్దిసేపట్లో విధుల్లోకి హాజరయ్యే లోపే ఒక్కసారిగా మృత్యువాత పడడంతో ఒక్కసారిగా గూడూరు మొత్తం ఒక్కసారిగా శోకసముద్రం అలుముకున్నాయి.. మృతదేహాలను వెలికి తీసిన అనంతరం గూడూరు మార్చురి కీ తరలించారు లారీ డ్రైవర్ నిద్రమత్తులో ఉండడం తోనే ప్రమాదనికి కారణం అయి ఉండొచ్చు అని స్థానికులు చర్చించుకుంటున్నారు.



# భూములు ఇవ్వలేమంటూ ఆర్డిఓకి వినతి పత్రం

**చౌటుప్పల్, విశాలభారతి:** మండలంలోని చిన్న కొండూరు రెవెన్యూ పరిధిలో గల గ్రామాలు తూర్పు గూడెం, మందోళ్ళ గూడెం, సంగారాయి చెరువు, లింగారెడ్డిగూడెం గ్రామాలలో గల రైతులకు వారసత్వముగా వస్తున్న భూములను ప్రభుత్వం ఆర్ ఆర్ ఆర్ ఆధీనంలోకి తీసుకోవడం వలన ఆ భూములు కోల్పోతున్న రైతులు కుటుంబాలు జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి వస్తుంది. అందువలన అట్టి భూమిని ఆర్ ఆర్ ఆర్ ఇవ్వలేమంటూ రైతుల ఆర్డిఓ గారికి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా మా భూములపై ఉన్న షరతులను ఉపసంహరించుకొని అలైన్మెంట్ మార్చి మా రైతులకు న్యాయం చేయగలరని విన్నవిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు భూరా కృష్ణారెడ్డి, గంగాదేవి సైదులు, చీరిక సంజీవరెడ్డి, బోరం ప్రకాష్ రెడ్డి, బోరం శ్రీనివాస్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.



## బిసిజి వ్యాక్సిన్ గురించి అవగాహన కార్యక్రమం

**మరిపెడ, విశాలభారతి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వయోజన బిసిజి వాక్సిన్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ మురళీధర్ డీప్యూటీ డీఎంహెచ్ ఓ మాట్లాడుతూ ఆగష్టు మాసం లో 18 సంవత్సరాలు పై బడిన వారికి క్షయ వ్యాధిని అంతం చేయడం. కొరకు 3 నెలల పాటు వాక్సిన్ వేసే కార్యక్రమం ఉంటుందని. ఈ టీకా కొరకు ప్రతి ఆశ, ఆరోగ్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఇంటి ఇంటికి వెళ్లి సర్వే చెయ్యాలని కోరారు. ఈ వయోజన బి. సి. జి. వాక్సిన్ తీసుకువడానికి అర్హత ప్రమాణాలు ముఖ్యం గా 60 ఏళ్లు పై బడిన వృద్ధులు, బాడీ మాస్ ఇండెక్స్ 18 కంటే తక్కువగా ఉన్నవారు, స్వీయ నివేదిత షుగర్ వ్యాది గ్రస్తులు, స్వీయ నివేదిత ప్రస్తుతం మరియు గతంలో పొగతాగుట, జనవరి 2021 నుండి క్రియాశీల టిబి వ్యాధిగ్రాస్తులతో సన్నిహిత సంబంధం, గత 5 సంవత్సరాలలో టీబీ వ్యాధి సోకిన చరిత్ర కల వారికి ఈ టీకా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి, డీప్యూటీ డెమో ప్రసాద్, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.





# డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

- భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

**పటాన్ చెరు, విశాలభారతి:** భారతినగర్ డివిజన్ లోని ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి అన్నారు. శుక్రవారం కార్పొరేటర్ సింధు జలమండలి అధికారులతో కార్పొరేటర్ సింధు ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియా పర్యటించారు. ఫెన్సింగ్ ఏరియాలో జలమండలి అధికారులతో కలిసి డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. కొత్త డ్రైనేజ్ పైపు లైన్ లకు ప్రతిపాదనలు పెట్టి సమస్యకు శాశ్వత పరిష్కరం చూపాలని జలమండలి అధికారులను సూచించారు. వర్షాకాలం ఉన్నందున డిసిల్టింగ్ పనులు త్వరగా పూర్తిచేయాలని కోరారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ సింధు అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం శివకృష్ణ, ఏఈ జనార్ధన్, బిఆర్ఎస్ నాయకులు కృష్ణగౌడ్, జైపాల్, జాకిర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ రఘురామిరెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ

- మరిపెడ రామాలయంలో ఖమ్మం ఎంపీ పూజలు

**మరిపెడ, విశాలభారతి:** పట్టణంలోని ప్రముఖ శ్రీ రామాలయాన్ని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభం తో స్వాగతం పలుకగా, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురామిరెడ్డి మాట్లాడుతూ మరిపెడ ప్రాంతంతో మనకు విడదీయరాని అనుబంధం ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, గంట్ల రంగారెడ్డి, ఉల్లి శ్రీనివాస్, వీసారపు శ్రీపాల్ రెడ్డి, గంధ సిరి అంబరీష, అలువాల ఉపేందర్ ప్రజాపతి, కొంపల్లి సురేందర్ రెడ్డి, మెంచు అశోక్, బొనగిరి సత్యనారాయణ, గంట్ల సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## సిఆర్టి ఉపాధ్యాయుడు మృతి పట్ల తీవ్ర దృగ్భాంతి వ్యక్తం

- రాష్ట్ర అధ్యక్షులు మాలోతు సోమేశ్వర్

**మహబూబాబాద్, విశాలభారతి:** గూడూరు మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయుడు ( సిఆర్టి ) చుంచ దేవేందర్ పాఠశాల విధులకు వెళ్తున్న క్రమంలో గూడూరు మండల కేంద్రం లో బస్ కోసం వేచి చూస్తుండగా కొంగ జామాయిల్ కర్ర లోడుతో వస్తున్న లారీ పల్టీ కొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందడం జరిగింది. గత 13 సంవత్సరాల నుండి మారుమూల గిరిజన ప్రాంతాలలో పని చేస్తూ, గత 4 సంవత్సరాల నుండి ములుగు జిల్లాలోని రాయిని గూడెం ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్నాడు. ఇక్కడి నుండి సుమారుగా 90 కిమీ దూరంకు వెళ్లి పని చేస్తున్నాడు. సకాలంలో పాఠశాలలో వేల్లెందుకు బయలు దేరిన అతి తక్కువ సమయంలో మృతి చెందడం జరిగింది. ఇతనికి తల్లితండ్రలిద్దరూ లేకపోవడం, ఇద్దరు చిన్న పిల్లలు ఉండడం, ఉద్యోగ భద్రత లేకపోవడంతో ఆ కుటుంబం రోడ్డు పాలెయిందని టిఆర్టి సంఘం రాష్ట్ర & జిల్లా అధ్యక్షులు మాలోతు సోమేశ్వర్, దారావతు బాలాజీ పేర్కొన్నారు. అలాగే గిరిజన సంక్షమ శాఖ అధికారులు దేవేందర్ కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రే ష్షియ, వారి భార్యకి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా సిఆర్టి నాయకులు, తోటి ఉపాధ్యాయులు పాల్గొని నివాళులు అర్పించారు.





## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, విశాలభారతి:** ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సామూహిక అక్షర అభ్యాసం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కెసిఆర్ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, ఎంపీటీసీలు మంజుల శ్రీశైలం యాదవ్, మాధవి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మండల విద్యాధికారి రాథోడ్, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిన్న రాములు, మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



వృధాగా వరదల పారుతున్న మిషన్ భగీరథ నీళ్లు

మిషన్ భగీరథ పైప్ లైన్ పగలి పోతే పట్టించుకునే నాధుడే లేడా?

పట్టించుకునే అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

విశాల భారతి Main Edition Page 4 13 Jun 2024 https://epaper.vishalabharati.com/clip/37334



## వృధాగా వరదల పారుతున్న మిషన్ భగీరథ నీళ్లు స్పందించిన అధికారులు..

**మరిపెడ, విశాలభారతి:** మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం సోషల్ వెల్ఫేర్ స్కూల్ ఎదురుగా మిషన్ భగీరథ పైపు మెయిన్ గేట్ వాల్ నందు వాటర్ లీకేజీ వృధాగా వరదరాబాదుతున్న మిషన్ భగీరథ నీళ్లు విశాల భారతి కథనానికి అధికారులు స్పందించి మరమ్మతులు చేయడం జరిగింది.

**విశాల భారతి ఎఫెక్ట్.**



## మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

- 30 రోజుల్లో డ్రగ్ రహిత జిల్లగా సూర్యాపేట
- జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు.

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టవలసిన చర్యలపై జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. మాదక ద్రవ్యాల వినియోగం పట్ల కలిగే నష్టాలను యువతకు అవగాహన పరిచేందుకు విస్తృత ప్రచారం కల్పించి, సూర్యాపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాటానికి సంబంధిత అధికారులు అందరూ క్రుషి చెయాలన్నారు. జిల్లాలో ఉన్న విద్యాసంస్థల్లో విద్యార్థుల అలవాట్లను, నడవడిని పరిశీలించాలని మాదకద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించాలని అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తన అలవాట్లను గమనిస్తూ ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలను తెలంగాణ సాంస్కృతిక సారధులు 12 మండలాలలో, పోలీస్ కళాబృందాలు 11 మండలాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, దీనిలో మాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం జూవైనల్ యాక్ట్ పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్, జెడ్పి సీఈవో వి వి అప్పారావు, డిఆర్ డి ఓ మధుసూదన్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## తలకొండపల్లి జడ్పీహెచ్ఎస్ చైర్మన్ గా లలితమ్మ



**కల్వకుర్తి, విశాలభారతి:** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల జడ్పీహెచ్ఎస్ పాఠశాల చైర్మన్ గా తలకొండపల్లి 1 గ్రామ మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షురాలు పెరుమాండ్ల లలితమ్మ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన పెద్దలకి, మహిళా సమాఖ్య సంఘం సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆమె తెలిపారు.



## పుట్టినరోజు సందర్భంగా నోట్ బుక్స్ పంపిణీ

- విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**కురవి, విశాలభారతి:** పెద్ద తండా, బంచరాయితండ, బంగారి గూడెం, చౌల్ల తండ గ్రామాలలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ తన పుట్టినరోజు సందర్భంగా మండలంలోని ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పెనులను పంపిణీ చేసి గొప్ప మనసు చాటుకున్నారు. పేద కుటుంబమైన విద్యార్థి సంఘాల్లో చురుకుగా పాత్ర పోషిస్తూ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు అంచలంచలుగా ఎదిగి విద్యార్థుల కోసం నిత్యం రాజులేని ఉద్యమాలు పోరాటాలు చేస్తూ ముందుకు సాగుతూ పోరాటాలే కాకుండా సహాయపడటంలో ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా పిడీఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యానబ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు భవిష్యత్తులో కూడా నా వంతు సహాయం చేస్తానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు మంచిగా విద్యను అభ్యసించి తల్లితండ్రుల పేర్లు, ఉపాధ్యాయుల పేర్లు స్కూల్ పేరు నిలబెట్టి మంచి స్థాయికి ఎదగాలని కోరారు. ఈ యొక్క ప్రోత్సాహం అనేది పిల్లల మనసుకి నాటుకొని పోతే వాళ్లు కూడా ఉన్నత స్థాయికి ఎదగడానికి మరియు వాళ్లు కూడా రాబోయే తరానికి సహాయ సహకారాలు అందించాలని ఈ చిన్న చిన్న ప్రోత్సాహకాలను అందించారు. ప్రభుత్వ బడులల్లో చదువుకునే పిల్లలకు ఇలాంటి గైడెన్స్ ఇవ్వడం మూలాన వాళ్లు కూడా ఉన్నత స్థాయికి చేరడానికి మనోధైర్యమని అన్నారు. నీరుపేద విద్యార్థులకు గత ఐదు సంవత్సరాల నుండి పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ విద్యార్థులకు ప్రతి సంవత్సరం తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్బుక్స్ పెన్నులు సహకారం అందిస్తూనే ఉన్నారు. ఇంతే కాకుండా రాబోయే కాలంలో కూడా ఈ యొక్క పేద విద్యార్థులకు నా సహాయ సహకారాలు తుది శ్వాస వరకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ నాయక్, పెద్ద తండా ప్రధానోపాధ్యాయులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్కీ డ్రా ద్వారా విద్యార్థుల ఎంపిక

- 3,5 ,8వ తరగతుల్లో గిరిజన విద్యార్థుల ఎంపిక
- లక్కీ డ్రా తీసిన అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** ఆదిభట్ల మున్సిపాలిటీ లోని కొంగర కలాన్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో శుక్రవారం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ప్రజ్ఞ హై స్కూల్, ఆమన్ గల్, ఫాతిమా హై స్కూల్, కొత్తూరు 3, 5 ,8 వ తరగతుల్లో గిరిజన బాలురు, బాలికల ఎంపిక కోసం లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ లక్కీ డ్రా లో విజేతగా నిలిచిన చిన్నారులను అభినందించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. మూడవ తరగతిలో 45 సీట్లు ఉండగా 39 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ఐదవ తరగతిలో 22 సీట్లకు గాను 58 మంది విద్యార్థులు, 8వ తరగతిలో 22 సీట్లకు 40 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. మొత్తం 89 సీట్లకు 137 మంది విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. వీరిలో 44 మందిని లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేపట్టారు. 137 మంది విద్యార్థిని, విద్యార్థులు దరఖస్తు చేసుకోగా 83 మంది విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రామేశ్వరి దేవి, సంబంధిత అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

## కేంద్రమంత్రి బండి సజయ్ కి శుభాకాంక్షలు



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ఢిల్లీలోని అధికార నివాసంలో కేంద్రమంత్రి బండి సంజయ్ ని భాజపా యువమోర్చ జాతీయ నాయకులు రాగిరి సాయిరామ్ గౌడ్. కలిసి ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. బండి సంజయ్ కి సముచిత స్థానం కల్పించినందుకు పార్టీ అధ్యక్షులు జేపీ నడ్డా, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా, ప్రధాని మోడీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## గ్రామలలో ప్రొఫెసర్ జయశంకర్ బాడిబాట కార్యక్రమం

**విశాలభారతి, చేవెళ్ల:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ ఎస్ తంగడపల్లి పాఠశాల లో 2024 25 ఈ విద్యా సంవత్సరంలో అడ్మిషన్ తీసుకున్న ఫస్ట్ క్లాస్ విద్యార్థిని విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ప్రధానోపాధ్యాయుడు ఏన్ గోపాల్ మాట్లాడుతూ...తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూల్లో చేర్పించాలని ప్రైవేట్ స్కూలకు దీటుగా ప్రభుత్వ స్కూల్లో నాణ్యం అయినా విద్య అందించడం జరుగుతుంది అని చెప్పడం అయింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ గోపాల్ సార్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ సార్ రామ్ చంద్రయ్య సార్ ఉపాధ్యాయులు మరియు ఏఏపిసి చైర్మన్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** ఇబ్రహీంపట్నం మండలంలోని దండుమైలారం, నేర్రపల్లి , ముకునూరు గ్రామాల్లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్ కో ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 33 కేవీ ఫీడర్ విద్యుత్ తీగలకు తగిలే చెట్టుకొమ్మలు తొలగించు కార్యక్రమం ఉండటం వలన సబ్స్టేషన్ పరిధిలోని ముకునూరు , దండుమైలారం నెర్రపల్లి గ్రామాల చుట్టుపక్కల పౌల్ట్రీ ఫామ్ , అగ్రికల్చర్ , బోర్లు,బావులకు ఉదయం 10 నుంచి 1 గంట వరకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు నిలిపివేయనున్నట్లు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.



# ఘనంగా రక్తదాతల దినోత్సవం

**ఆర్మూర్,విశాల భారతి.** ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా ధర్మారం గ్రామంలో సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ యువకులు గ్రామ ప్రజలు తరలివచ్చి 42 యూనిట్ల రక్తం ఇవ్వడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి , డా. తుకారాం రాథోడ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిచారు. ప్రజలు ముఖ్యంగా యువత రక్త దానం చేయడాన్ని అలవాటు చేసుకుంటే అది అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు , గర్భిణీ స్త్రీలకు, ప్రమాదాలలో గాయపడ్డ వారి విలువయిన ప్రాణాలను కాపాడుతుంది. ఈ కార్యక్రమంలో సూర్య ఆరోగ్య సంస్థ చైర్మన్ ఉదయ సూర్య భగవాన్ చేకూరి ,సంస్థ ప్రతనిధులు కె రామకృష్ణ, పి నాగేశ్వర రావు, రాజేంద్ర కుమార్ విక్రమ్, ప్రశాంత్, వినోద్, డి పి ఎమ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక వైద్యులచే 146 మందికి వైద్య సేవలు

**ధర్పల్లి విశాల భారతి,** గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్యులచే వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. శుక్రవారం నిర్వహించిన ఆరోగ్య మేళా కు విశేష స్పందన లభించిందని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్. సుశాంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎముకలు, చెవి, ముక్కు, గొంతు ప్రత్యేక వైద్యులచే ఆరోగ్యమేళా నిర్వహించడం జరిగింది. ఈ ఆరోగ్యమేళాకు చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చారు. ఇందులో ఎముకలకు సంబంధించిన రోగులు 74 మందికి, చెవి ముక్కు గొంతు సంబంధించిన సమస్యల గురించి 72 మందికి ప్రత్యేక వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించి 174 మందికి కావాల్సిన మందులను ఉచితంగా ఇచ్చి తగిన సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సుశాంత్ రెడ్డి, ఇ.ఎన్.టి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి విశాల భారతి** కల్వకుర్తి మండలం జిల్లెల గ్రామంలో ఇటీవల కర్నాటి లక్ష్మమ్మ అనే మహిళ మృతి చెందింది. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు సమకూర్చిన రూ.3వేలను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బీరయ్య, రంగారెడ్డి, మహేంద్రం, మల్లయ్య, శ్రీశైలం, సత్యలు, యాదయ్య నరసింహ, బాలస్వామి, రమేష్ రాము, శ్రీశైలం, నితిన్, అబి తదితరులు పాల్గొన్నారు.



# నీట్ పరీక్షను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలి

- **షాబ్బుద్దీన్**

**కల్వకుర్తి విశాల భారతి** నీట్ పరీక్షను వెంటనే రద్దుచేసి మళ్లీ పకడ్బందీగా పరీక్ష నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని ఎన్ ఎస్ యు ఐ కడ్తాల్ మండల అధ్యక్షుడు షాబుద్దీన్ డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష పేపర్ లీకై విద్యార్థులకు అన్యాయం జరిగిన నేపథ్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో ఎన్ ఎస్ యూ ఐ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా NSUI మండల అధ్యక్షుడు శబ్బుద్దీన్ మాట్లాడుతూ.. నీట్ పరీక్షను వేంటనే రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. విద్యార్థులందరు రాత్రింబవళ్ళు కష్టపడి చదివి పరీక్ష రాస్తే ఆ పేపర్ లీకై అర్హులైన విద్యార్థులకు అన్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలో వచ్చిన ప్రతి సారి తమ కల్లబొల్లి మాటలతో మోసాపూరితమైన హామీలతో విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కలిసి లక్షల విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారని విమర్శించారు. దీనికి ప్రధానమంత్రి మోడీనే బాధ్యత వహించి ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజులలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి భారీ ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు క్యామ రాజేష్, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు భానుకిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతుకానికి గురైన నెమలి

- **చికిత్స చేసిన అధికారులు**



**ఆర్మూర్, విశాల భారతి** నందిపేట మండలంలోని చిమ్రాజు పల్లి గ్రామ శివారులో ఎంపీటీసీ శ్రీనివాస్ వ్యవసాయ భూమిలో ట్రాన్స్ఫార్మర్ వద్ద నెమలి విద్యుత్ ఘాత్కానికి గురై కాలికి తీవ్ర గాయం అయింది. ఎంపీటీసీ అధికారులకు సమాచారం అందించడంతో అటవీ శాఖ అధికారి సుధాకర్, ఆధ్వర్యంలో పశు వైద్యశాలకు తీసుకురావడంతో పశు వైద్యాధికారి హనుమంతు రెడ్డి చికిత్స చేశారు. అనంతరం నెమలిని చిన్నాపూర్ అడవిలో విడిచిపెట్టారు.

# పెండింగ్ వేతనాల చెల్లింపు జాప్యంపై ఆసుపత్రి కార్మికుల సమ్మె

- **గంటల తరబడి ఆసుపత్రి ఎదుట బెఠాయింపు**
- **జీవో నంబర్ 60 ని పూర్తిస్థాయిలో అమలు చేయాలి**




**వనపర్తి విశాల భారతి:** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని జిజిహెచ్,ఎంసిహెచ్ విభాగాల్లో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు రావలసిన మూడు నెలల పెండింగ్ వేతనాల చెల్లింపుల్లో తీవ్రమైన నిర్లక్ష్య ధోరణినిపై ఆసుపత్రి కార్మికులు ఆగ్రహించారు. వేతనాల చెల్లింపుపై పొంతనలేని సమాధానంలతో విసుగు చెందిన ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కార్మికులు ఆకలి గోసతో శుక్రవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జి జి హెచ్ ఎం సి హెచ్ లో పారిశుద్ధ్య భద్రత పేషంట్ కేర్ సూపర్వైజర్ విభాగాల కార్మికులు ఉదయం 7 గంటల నుండి మెరుపు సమ్మెకు దిగి గంటల తరబడి ఆసుపత్రి ఎదుట బెఠాయించి ఉధృత ఆందోళన చేపట్టారు.ఆసుపత్రి వైద్యశాఖ అధికారులకు ఆందోళన కారులకు తీవ్రమైన వాగ్వాదం జరిగే ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య భద్రతా పైష టికెట్ సూపర్వైజర్ కార్మికుల సంక్షేమం కోసం ముందు చూపుతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతినెల వేతన బడ్జెట్ ను విడుదల చేస్తున్న క్షేత్రస్థాయిలో కార్మికులకు మాత్రం వేతనాల వెతలు తీరడం లేదని వాపోయారు. వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అంబియన్స్ ఏజెన్సీ అవినీతి అక్రమాలపై గత కొన్ని నెలలుగా విచారణ జరుగుతుందని ఈ విచారణ కు ఆసుపత్రి కార్మికులు పూర్తి స్థాయిలో వివరాలు అందజేస్తూ సహకరిస్తున్నారని కానీ విచారణ పేరుతో మూడు నెలలుగా కార్మికులకు రావాల్సిన వేతనాలను పెండింగ్ పెట్టారని అన్నారు. ఈ సమస్యపై ఇప్పటికే యూనియన్ కార్మికుల కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్, శాసన సభ్యులు మేఘ రెడ్డి, ప్రణాళిక సంఘం చైర్మన్ చిన్నా రెడ్డి దృష్టిలకి కూడా తీసుకెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆందోళన దగ్గరికి చేరుకున్న ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రంగారావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ చైతన్య గౌడ్ ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ ప్రభాకర్ లు కార్మికులకు నచ్చజెప్పి ప్రయత్నంలో అధికారులకు కార్మికులకు తీవ్రమైన వాగ్వాదం చోటుచేసుకుంది. చివరకు ఐదు రోజుల్లో పెండింగ్ వేతనాలు మొత్తం చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళనను విరమించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియూసి వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజ్, అఖిల పక్ష ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ లు ప్రత్యక్షంగా పాల్గొని తమ సంపూర్ణ సంఘీభావన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఏఐటీయూసీ యూనియన్ నేతలు కార్మికులు నరసింహ, గంధం శ్రీను, దర్గా స్వామి, కుమార్, నరేందర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# నూతన భవనం ప్రారంభించిన తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రాష్ట్ర చైర్మన్ శోభ

**ధర్పల్లి విశాల భారతి** ధర్పల్లి మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు నూతన భవనాన్ని తెలంగాణ గ్రామీణ బ్యాంకు రాష్ట్ర చైర్మన్ శోభ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, లక్ష్మీదేవి చిత్రపటానికి పూలమాలవేసి వేద పండితులచే పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో శోభ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం భీమా చెల్లించి ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబాలకు 20 లక్షలు, పది లక్షల రూపాయల చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ బ్యాంకు ఏర్పాటు చేసి ( 8 ) ఏనిమిది వసంతాలు పూర్తి చేసుకుని నేడు నూతన భవనంలోకి రావడం జరిగిందని ఆమె అన్నారు. ప్రజలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. వెయ్యి రూపాయలు భీమా పాలసీ కట్టిన వారికి 20 లక్షల ప్రమాద బీమా.. అలాగే 500 రూపాయలు భీమా పాలసీ కట్టిన వారికి పది లక్షల రూపాయల బీమా వర్తిస్తుందని ప్రతి ఒక్కరూ భీమా పాలసీ చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలకు 30 కోట్ల రూపాయల చెక్కును ఆమె విడుదల చేశారు. మహిళా సంఘ సభ్యులు డబ్బును పొదుపుగా వాడుకొని, సకాలంలో రుణాలు చెల్లించి, బ్యాంకు కు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రీజినల్ మేనేజర్ నవీన్ కుమార్, నాబార్డు డి.డి.ఎం. ప్రవీణ్ కుమార్, నిజామాబాద్ ఎల్.డి.ఎం.అశోక్ చావాన్,ఎంపీపీ నల్ల సారిక, డ్వాక్రా సంఘాల మహిళలు, బ్యాంకు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.



# పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- **జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్త**

**భీమదేవరపల్లి విశాల భారతి** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఫ్లోరింగ్, ఎలక్ట్రికల్స్ పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమ కొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా అధికారులు ఆదేశించారు. భీమదేవరపల్లి, ముల్కనూర్, వంగర, కొప్పూర్ గ్రామాల్లోని ప్రాథమిక ఉన్నత, మోడల్,కేజీవీబీ పాఠశాలలను ఆమె శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీట్ కు సంబంధించిన స్టడీ మెటీరియల్, పాఠశాలలకు బీరువాలు అందిస్తామన్నారు. వివిధ గ్రామాల్లో జరుగుతున్న మిషన్ భగీరథ సర్వే పనితీరు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఐదు నెలల పెండింగ్ బిల్లులు రాలేదని కలెక్టర్ కు విన్నవించగా త్వరగా వచ్చేలాగా చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులకు బుక్స్,డ్రెస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఈ శంకరయ్య, ఎంపీడీవో వీరేశం, ఏపీవో కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్, మధు, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఓసి అందజేత

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పి.శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ హైదారాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆయన చికిత్స కోసం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ని సంప్రదించగా, ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్య ఖర్చుల కోసం రూ.2,60,000 ఎల్ఓసి మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. వారి కుటుంబ సభ్యులు ముత్యాల సునీల్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు.



# ఎమ్మెల్సీ మహేష్ కుమార్ కు పిసిసి పదవి రావాలని ప్రత్యేక పూజలు

**ఆర్మూర్, విశాల భారతి** నందిపేట్ మండలంలోని చౌడమ్మ కొండూరు గ్రామంలో శుక్రవారం చౌడమ్మ దేవాలయంలో బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు పిసిసి అధ్యక్ష పదవి రావాలని అమ్మవారికి అభిషేకము అర్చన చేశారు. అంతేకాకుండా అమ్మవారి ముందు కొబ్బరికాయ ముడుపు వేయడం జరిగింది. మహేష్ కుమార్ గౌడ్ కు అధ్యక్ష పదవి వచ్చిన వెంటనే కొండూరు గ్రామంలో అమ్మవారి దేవాలయంకు వచ్చి వారు ఆ ముడుపుని తన చేతుల మీదగా విప్పుతారని చెప్పి ఆ అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని కాంగ్రెస్ నాయకులు అమ్మవారికి మొక్కు చెల్లించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిసిసి డెలిగేట్ సామల దేవిదాస్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేతిరి గంగ సాయిలు, మండల జనరల్ సెక్రెటరీ బి రాజేశ్వర్ జి జీవన్ రవి, సంజీవ్, వెంకటరమణ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# స్వీపర్ల సమస్యలు పరిష్కారం చేయాలని వినతి

**వనపర్తి విశాల భారతి:** కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, అమలకు నోచుకుని సుప్రీంకోర్టు తీర్పు ఒకే రకమైన పని చేస్తున్న స్వీపర్లకు రెండు రకాలుగా రూ.5200, రూ.1623 జీతాలు అమలు చేయాలని, తక్కువ వేతనాల దుర్భర జీవితాలు అనుభవిస్తున్న స్వీపర్లు.. ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐటీయూసీ డిమాండ్ చేశారు. స్వీపర్ల సమస్యలు పరిష్కారం చేయాలని శుక్రవారం ఏఐటీయూసీ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణలు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లకు అతి తక్కువ వేతనాలు అమలు చేస్తున్నారని 2016 అక్టోబర్ 17న తీసుకొచ్చిన జీవో నెంబర్ 180 ప్రకారం తేదీ 25.11 1993 నాటికి ముందు అనుమతి పత్రాలు ఉన్న స్వీపర్లకు నెలకు 5200 తర్వాత వారికి నెలకు 1623 గా విభజించి జీతాలు ఇస్తున్నారని ఇది సుప్రీంకోర్టు తీర్పుకు (సమాన పనికి సమాన వేతనం) చాలా విరుద్ధమని ప్రకటించారు. చాలీచాలని వేతనాలతో స్వీపర్లు అత్యంత దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్వీపర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పార్ట్ టైం నిబంధనలో తొలగించి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్ని పాఠశాలల్లో స్వీపర్ల నియామకం చేపట్టాలని చనిపోయిన స్వీపర్ల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని 60 సంవత్సరాలు నిండిన స్వీపర్లకు 15 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను ఇచ్చి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయం అందజేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘం తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ డెయిరీ అధ్యక్షులుగా ఠాగూర్ నరేందర్

**చిగురుమామిడి, విశాల భారతి:** మండలంలోని నవాబుపేట గ్రామ కరీంనగర్ డెయిరీ అధ్యక్షుడిగా ఠాగూర్ నరేందర్ సింగ్, డైరెక్టర్లుగా గూళ్ల నాగరాజు, మర్రి ఐలేష్ యాదవ్ లు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రూట్ సూపర్వైజర్ సీతా రవి తెలిపారు.ఈ సందర్భంగా ఠాగూర్ నరేందర్ సింగ్ మాట్లాడుతూ పాలఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానని,డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రావు సహకారంతో పాల కేంద్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువస్తానని తెలిపారు.పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా కరీంనగర్ డెయిరీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఇతర డెయిరీలకు ఆదర్శంగా నిలుస్తుందని నరేందర్ సింగ్ సంతోషం వ్యక్తం చేశారు.తన ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లకు,పాల ఉత్పత్తిదారులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల కేంద్రం డైరెక్టర్లు సంధి రాంరెడ్డి,గుల్ల రవి,పోతారవేని రాజయ్య యాదవ్, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily





# కన్నప్పని ఆ పరమేశ్వరుడు ఇచ్చిన ఆజ్ఞతోనే తీశాం

## టీజర్ లాంచ్ ఈవెంట్‌లో డా.మోహన్ బాబు

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప'ను భారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా.మోహన్ బాబు నిర్మించిన ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. శుక్రవారం నాడు ఈ చిత్రం నుంచి టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ మేరకు టీజర్ లాంచ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. డా.మోహన్ బాబు మాట్లాడుతూ.. 'కన్నప్ప ఏ తరానికి అయినా కొత్తగానే ఉంటుంది. భక్తి భావం, ధూర్జటి మహాకవి ఎలా రాశారు? శ్రీకాళహస్తి మహత్యం ఏంటి? అన్నది ఈ చిత్రంలో చూపించాం. ఎంతో వ్యయప్రయాసతో నిర్మించాం. భారత దేశంలోని నాలుగు మూలల ఉన్న మహా నటుల్ని ఈ చిత్రంలో తీసుకున్నాం. శరత్ కుమార్ తీసిన పెదరాయుడు సినిమాను నేను తీశాను. ఎలాంటి పాత్రనైనా అవలీలగా శరత్ కుమార్ పోషించగలరు. ఇది కేవలం భక్తి చిత్రమే కాదు. అన్ని రకాల అంశాలుంటాయి. పరమేశ్వరుడు ఇచ్చిన ఆజ్ఞతోనే ఈ సినిమా తీశాం. ముందుగా కన్నప్ప కోసం కృష్ణంరాజు గారితో మాట్లాడాం. విష్ణు కోసం కన్నప్ప తీయాలని అనుకుంటున్నానని చెబితే.. ప్రభాస్ కోసం రాసుకున్న కథను కూడా కృష్ణంరాజు గారు ఇచ్చేశారు. మేం ముమ్మందు ఇంకా ఎన్నో ఈవెంట్‌లు నిర్వహిస్తాం. నిర్మాతగా నాకు మాత్రమే కాకుండా.. కన్నప్ప టీంకు ప్రజలందరి ఆశీస్సులు కావాలి' అని అన్నారు. విష్ణు మంచు మాట్లాడుతూ.. ' 'కన్నప్ప'ను ప్రతీ ఒక్క ఆడియెన్ భుజానికి ఎత్తుకుని ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా అభిమానుల నుంచి వస్తున్న సపోర్ట్‌ని చూస్తూనే ఉన్నాను. అందుకే వాళ్లలోంచి కొంత మందిని ఇక్కడకు పిలిచాను. ఎంతో జాగ్రత్తగా తీసి ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తున్నాం. కన్నప్ప నా బిడ్డలాంటిది. ఈ కన్నప్ప కోసం ఇంత మంది ఆర్టిస్టులని ఎందుకు తీసుకున్నామనేది సినిమా చూస్తేనే అందరికీ అర్థమవుతుంది. నేను ఇప్పుడు ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఇకపై ప్రతీ సోమవారం కన్నప్ప నుంచి అప్డేట్ వస్తూనే ఉంటుంది. ఇది నా వర్షన్‌లో రాసుకున్న 'కన్నప్ప'. అందుకే వరల్డ్ ఆఫ్ కన్నప్ప అని అందరినీ ఆహ్వానించాం. నేను రెండో శతాబ్దం కథను చెబుతున్నాను. దానికి తగ్గట్టుగా ఉండాలనే న్యూజిలాండ్ లొకేషన్‌లో సినిమాను తీశాం. బడ్జెట్ గురించి ఆలోచించలేదు. చరిత్రలో నిలిచిపోయే సినిమా తీస్తున్నామని ముందుకు వెళ్లాం. నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ అద్భుతంగా నటించారు. ఈ కన్నప్ప మీ అందరికీ నచ్చుతుందని భావిస్తున్నా. హర హర మహదేవ్' అని అన్నారు.

# పరమ చెత్త ట్రోలింగ్ ఎదుర్కొన్నాను: జాన్వీ



భవిష్యత్‌లో చరణ్ తో కలిసి జగదేక వీరుడు అతిలోక సుందరిలో నటించే వీలుంది. మృగనయానలతో వాలు చూపులతో గుండె గిల్లుతున్న కొంటె లేడీ జాన్వీ కపూర్ టాలీవుడ్ లో ఎన్టీఆర్, రామ్ చరణ్ లాంటి అగ్ర హీరోల సరసన నటిస్తున్న సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ దేవరతో తెలుగు చిత్రసీమలో అడుగు పెడుతున్న ఈ నవయవ్వని, బుచ్చిబాబు స్పోర్ట్స్ డ్రామాలో చరణ్ సరసన నటించేస్తోంది. భవిష్యత్‌లో చరణ్ తో కలిసి జగదేక వీరుడు అతిలోక సుందరిలో నటించే వీలుంది. ఇదిలా ఉంటే జాన్వీ కపూర్ నటించిన `మిస్టర్ & మిసెస్ మహి` ఇటీవలే విడుదలైన సంగతి తెలిసిందే. ఇందులో కూడా రాజ్‌కుమార్ రావు ప్రధాన పాత్ర పోషించారు. ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చింది. అయితే జాన్వీ నటనకు మంచి పేరొచ్చింది. ఈ చిత్రం గురించి జాన్వీ కపూర్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. స్పోర్ట్స్ డ్రామాలో నటించినందుకు పెద్దగా ట్రోల్ చేసారని వెల్లడించింది. ఒక వైద్యుడు సోషల్ మీడియా ఖాతాలో క్రికెట్ ఆధారిత సినిమా చేయడానికి చెత్త అభ్యర్థి అని తనను ట్రోల్ చేసినట్టు జాన్వీ వెల్లడించింది. జాన్వీ కపూర్ ఈ చిత్రం కోసం చాలా కష్టపడి ఒక సంవత్సరం పాటు క్రికెట్ ఆడటం నేర్చుకుంది. క్రికెట్ ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు తన భుజాలకు కూడా గాయమైంది. క్రికెట్ ప్లేయర్ గా తన నట ప్రదర్శనకు నిజానికి చాలా మంది నుంచి ప్రశంసలు కురిసాయి. క్రిటిక్స్ సైతం ప్రశంసించారు. అయితే సదరు వైద్యుడి అభిప్రాయం వేరుగా ఉంది. తాను ఇంత ఇచ్చినా ఈ ట్రోల్స్ ఎప్పటికీ ఆగవని, కొన్నిసార్లు అవి పెద్దగా బాధించాయని, అయితే జీవితంలో తాను కోరుకున్నది చేస్తూనే ఉంటానని జాన్వీ చెప్పింది. ధడక్ చిత్రంతో కథానాయికగా కెరీర్ ప్రారంభించిన జాన్వీ కపూర్ పలు చిత్రాల్లో అవార్డ్ విన్నింగ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఇప్పుడిలా సడెన్ గా ట్రోలింగ్ ని ఎదుర్కొన్నానని తెలిపింది.

# రాబిన్‌హుడ్ నుంచి లేడీ బాస్‌గా శ్రీలీల



హీరో నితిన్ యూనిక్ యాక్షన్, హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ 'రాబిన్‌హుడ్'లో డాజ్లింగ్ దివా శ్రీలీల ఫిమేల్ లీడ్ రోల్ పోషిస్తుంది. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. శ్రీలీలాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, మేకర్స్ ఆమె పాత్రను లేడీ బాస్ నీరా వాసుదేవ్‌గా పరిచయం చేశారు. శ్రీలీల తన చుట్టూ టైట్ సెక్యురిటీతో ప్రైవేట్ జెట్‌లో దిగినట్లు ఈ వీడియో ప్రజెంట్ చేస్తోంది. ఆమె వెయిట్ తెలియకపోయినా హెడ్ వెయిట్ ఇన్ఫినిటీ. ఆమె యారోగెంట్ క్యారెక్టర్ లో కనిపిస్తుంది. టీజర్‌లో "జ్యోతీ, సునామీలో టి సైలెంట్ ఉండాలి... నా ముందు నువ్వు సైలెంట్‌గా ఉండాలి' అని శ్రీలీల చెప్పిన డైలాగ్ అలరించింది. మూవీలో శ్రీలీల పాత్ర, నితిన్ పాత్రకు పూర్తి భిన్నంగా ఉంటుంది. నితిన్, శ్రీలీల పాత్రలు రాయడంలో వెంకీ కుడుముల స్పెషల్ కేర్ తీసుకున్నారు. విజువల్స్ గ్రాండ్‌గా అనిపించాయి. ప్రొడక్షన్ వాల్యూస్ టాప్-క్లాస్‌గా వున్నాయి.

# నితిన్ లాంఛ్ చేసిన 'కమిటీ కుర్రోళ్ళు' టీజర్




పెరిగి పెద్దై బాధ్యతలను మోస్తున్న పెద్దవాళ్లనైనా, యువత అయినా ఏదో ఒక సందర్భంలో చిన్నతనమే బావుందని అనుకుంటాం. అలా అనుకోవటం కూడా నిజమే! ఎలాంటి పొరపచ్చాలు, అడ్డుగోడలు, బాధలు లేకుండా స్నేహితులతో కలిసి సరదాగా గడిపే బాల్యమే ఎంతో గొప్పది... ఈ పాయింట్‌ను బేస్ చేసుకుని రూపొందుతోన్న చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'. నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందుతోన్నఈ సినిమాకు యదు వంశీ దర్శకుడు. పక్కా ప్లానింగ్‌తో మేకర్స్ అనుకున్న సమయానికి కన్నా ముందే సినిమా షూటింగ్‌ను పూర్తి చేయటం విశేషం. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో బిజీగా ఉంది. త్వరలోనే విడుదలకు సిద్ధమవుతుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ శుక్రవారం రోజున 'కమిటీ కుర్రోళ్ళు' టీజర్ విడుదలైంది. ప్రముఖ హీరో నితిన్ సోషల్ మీడియా వేదికగా టీజర్‌ను విడుదల చేసి చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలిపారు.

# 'శ్వాగ్' నుంచి హైలీ ఎంటర్ టైనింగ్ 'రేజర్' టీజర్ రిలీజ్




వెరైటీ సబ్జెక్ట్‌లతో అలరిస్తున్న శ్రీవిష్ణు కింగ్ ఆఫ్ కంటెంట్ అని ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రతి సినిమాలోనూ కావాల్సినంత ఎంటర్‌టైన్‌మెంట్ ఉండేలా చూసుకుంటూ డిఫరెంట్ స్క్రిప్ట్‌లను ఎంచుకుంటున్నారు. హసిత్ గోలీ దర్శకత్వంలో చేస్తున్న తన అప్ కమింగ్ యూనిక్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'శ్వాగ్'లో హిలేరియస్ రోల్ లో కనిపించనున్నారు. శ్వాగ్ శ్రీ విష్ణు, హసిత్ గోలీల నుండి మరొక యూనిక్ అటెంప్ట్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమాలోని అన్ని ప్రధాన పాత్రలను పరిచయం చేసిన తర్వాత మేకర్స్ రేజర్ టీజర్ ని రిలీజ్ చేశారు. శ్రీవిష్ణు మగవారి గురించి స్ట్రాంగ్ స్టేట్మెంట్ ఇవ్వడంతో వీడియో ప్రారంభమవుతుంది. శ్రీవిష్ణు భవభూతి అనే మగ చావినిస్ట్ క్యారెక్టర్ పోషించారు. అతని లుక్స్, టెర్రిఫిక్ మేక్‌ఓవర్ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేసింది. శ్రీవిష్ణు అద్భుతమైన చరిష్మా తో అందరిదృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. అతని క్యారెక్టర్ ప్రేక్షకులను రెండుగా డివైడ్ చేస్తుంది. అతన్ని ప్రేమించినా, ద్వేషించినా, మీరు భవభూతిని ఎక్కువ కాలం గుర్తుంచుకుంటారు. టీజర్ హైలీ ఎంటర్టైనింగ్ గా ఉంది. హసిత్ గోలీ రైటింగ్ హిస్టీరికల్‌గా ఉంది, అతని డైరెక్షన్ అద్భుతంగా ఆకట్టుకుంది. వింజమర వంశంలో క్వీన్ రుక్మిణి దేవిగా రీతూ వర్మ నటిస్తోంది.



వైవిధ్యమైన చిత్రాలతో సౌత్ ఆడియెన్స్ కు దగ్గరైన హీరో విజయ్ ఆంటోనీ "తుఫాన్" చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్ పై కమల్ బోరా, డి.లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్ లో "తుఫాన్" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. "తుఫాన్" సినిమాను త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకురానున్నారు. ఈ రోజు "తుఫాన్" ఫస్ట్ సింగిల్ 'తుఫాన్ లా' రిలీజ్ చేశారు. 'తుఫాన్ లా' పాటకు భాష్యశ్రీ లిరిక్స్ అందించారు. హైమత్ మహమ్మద్ పాడారు. విజయ్ ఆంటోనీ, అచ్చు రాజమణి సంగీతాన్ని అందించారు. ' ఈ వాన నీలో ఈ క్షణం ఓ హోరై కురిసెనా.. పదే పదే ఆవేదనే నిన్నే వేధించెనా...నువ్వు నువ్వుగానే ఉన్న నీలో ఏదో యుద్ధమా..మాటలాడకున్న గుండెలోన ఇంత శబ్దమా..ఈ నిప్పు వానలే మరింత రాలేనురా, ఆ నొప్పె రేగుతూ ప్రళయాన్ని దాటేనురా, నిన్ను కాల్చుతున్న జ్వాలలన్నీ ఆర్పివేసి రా, తుఫానులా..' అంటూ సాగుతుందీ పాట. హీరో క్యారెక్టరైజేషన్ లోని సంఘర్షణను వివరిస్తూ ఈ పాటను రూపకల్పన చేశారు.

# ఏడు జన్మలకు లావణ్య భర్త అతడే!



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్-లావణ్య త్రిపాఠి ప్రేమించి పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. ఐదారేళ్ల పాటు ప్రేమించుకుని పెద్దల్ని ఒప్పించి వివాహ బంధంతో ఒకటయ్యారు. ప్రస్తుతం వారి ధాంపత్య జీవితం సంతోషంగా సాగిపోతుంది. మెగా కోడలిగా అడుగు పెట్టిన తర్వాత ఆ ఇంటి బాధ్యతలు తీసుకుంది. అలాగని కుటుంబ సభ్యులెవరు? ఆమె స్వేచ్ఛకి భంగం కలిగించలేదు. ఆమెకు ఇవ్వాల్సినంత స్వేచ్ఛ ఇచ్చారు. ఎంచక్కా సినిమాలు చేసుకోమన్నారు. మంచి పాత్రలు వస్తే తప్పకుండా చేస్తానని కూడా లావణ్య రివీల్ చేసింది. భర్త నుంచి అన్ని రకాలుగా సహకారం లభిస్తుంది. లావణ్య తొలి నుంచి సినిమాల పరంగా కొన్ని నియమ నిబంధనలు విధించుకునే పనిచేసింది. గ్లామర్ పాత్రలకు ఎప్పుడూ దూరంగానే ఉంది. ఇప్పడా డిస్టెన్స్ ఇంకా పెరిగే అవకాశం ఉంటుంది. ఎంపికల విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవరించే ఛాన్స్ ఉంది. అయితే లావణ్య త్రిపాఠికి పెళ్లి అయిపోయిందని ఓ అభిమాని ఫీలైనట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓ నెటి జనుడు ఈ జన్మకి కుదరలేదు. వచ్చే జన్మలోనైనా మిమ్మల్ని పెళ్లి చేసుకుంటా? అని ఓ పోస్ట్ పెట్టాడు. దానికి లావణ్య తెలివైన సమాధానం ఇచ్చింది. పెళ్లిళ్లు స్వర్గంలో నిశ్చియించబడతాయి. నేను దాన్ని బలంగా నమ్ముతా. ఈ జన్మలోనే కాదు..ఏడు జన్మలకు అతనే నా భర్త గా వస్తారని నమ్ముతున్నాను. శిస్తున్నాను అని చెప్పకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్టె నెట్టింట వైరల్ గా మారింది. ప్రస్తుతానికి లావణ్య త్రిపాఠి తెలుగులో సినిమాలేవి చేయలేదు. తమిళ్ లో మాత్రం `థానల్` అనే సినిమా చేస్తుంది. ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఈ సినిమా లావణ్య పెళ్లికి ముందే కమిట్ అయింది. షూటింగ్ డిలే అవ్వడంతో ఆలస్యమవుతోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.